WWW.KALAMNIGHA.COM

కలం నిఘా
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 14 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 192, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ
మధుసూదనా చారికి బాధ్యతలు



2

మెడికల్ కాలేజీకి
సాయిబాబా భౌతిక కాయం



కుటుంబ సభ్యుల ప్రకటన 2

# జుగుప్సాకరంగా...
# నేతల భాష

## రాజకీయ నేతల భాష మారాలి: కిషన్ రెడ్డి

- అలయ్ బలయ్ అంటే దత్తాత్రేయ : సీఎం రేవంత్‌రెడ్డి
- రాజకీయాలకు అతీతంగా గౌరవింప బడుతున్న దత్తాత్రేయ
- ఉద్యమానికి ఊపిరి పోసిన అలయ్ బలయ్
- తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపిన సాంస్కృతిక దళం
- అలయ్ బలయ్‌కు హాజరైన ప్రముఖులు
- 19 ఏళ్ల నుంచి దసరా సందర్భంగా అలయ్ బలయ్
- దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహణ
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఘనంగా అలయ్ బలయ్



హైదరాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్) తెలంగాణలో దసరాపెద్ద పండగ. దసరా పండగంటే అందరికీ పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకొస్తాయి. అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గుర్తుకొస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా గౌరవింపబడే బండారు దత్తాత్రేయగత 19 ఏళ్ల నుంచి దసరా సందర్భంగా అలయ్ బలయ్‌నుఏర్పాటు చేస్తున్నారని, అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను అలయ్ బలయ్ ద్వారా దత్తాత్రేయ పునరుద్దరించడానికి ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ సంస్కృతిని నలు దిశలా వ్యాపించడానికి , తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యం అయినప్పుడు పొలిటికల్ జేఏసీ ఏర్పాటు కు అలయ్, బలయ్ స్ఫూర్తిగాఉపయోగపడిందని ఆయన అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో ఆదివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఢంకా మ్రోగించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, ..మిగతా 2లో



## పట్నం మహేందర్ రెడ్డి... విప్ ఎవరికి జారీ చేస్తారు?

### ఆయన ఏ పార్టీలో ఉన్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలి
### చిట్‌చాట్‌లో హరీష్ రావు

హైదరాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్) బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్‌రావు. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన హరీష్ రావు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని చేర్చుకుని చీఫ్ విప్ పదవి ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారు.అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ ఛైర్మన్ స్వయంగా పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్ ఎంపికైనట్లు బులెటిన్ ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. పట్నం మహేందర్ రెడ్డి అనర్హత పిటిషన్ కౌన్సిల్ ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి హాయాంలో రాజ్యంగం ఎలా ఖూనీ జరుగుతుందనే దానికి ఇదొక ఉదాహరణ. పీఏసీ ఛైర్మన్ పదవి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలానే వ్యవహరించింది. అరికెపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్వయంగా సీఎం, మంత్రులు చెప్పారు. పట్నం మహేందర్ రెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తి అన్న విషయాన్ని ప్రభుత్వం చెప్పాలని' హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇవాళ నేను తల్వార్ పట్టుకున్నా... రేపు మీరు పట్టుకోవాలి



### జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి సద్దుల బతుకమ్మ వేడుకల్లో డీజే వాదకంపై కేసు

హైదరాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్) జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదైంది. హైదరాబాద్ బంజారా హిల్స్‌లో గురువారం జరిగిన ..మిగతా 2లో

## పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు-బీటీ రోడ్లకు మోక్షం

### ఎదురు చూస్తున్న పల్లె పండుగ వచ్చేసింది
### పల్లె పండుగ కార్యక్రమంలో రూ.4,500 కోట్లు నిధులతో 30 వేల పనులు చేపట్టేందుకు సిద్ధమైన యంత్రాంగం



అమరావతి అక్టోబరు 13 (నిఘా న్యూస్) గ్రామాల్లో అభివృద్ధి పనులకు అంకురార్పణ చేసే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం అమలు కోసం ఆగస్టు 23న రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి తీసుకున్న నిర్ణయాల మేరకు, పల్లెల్లో పనులు ప్రారంభిచాలని ఆదేశించారు. మొత్తం 30 వేల పనులు చేపట్టాల్సి ఉండగా, పెండింగ్‌లో మూడు వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల మేర తారు రోడ్లు ఉన్నాయి. వీటితో పాటు రైతులకు ఉపయోగపడేలా పంట కుంటలు, పశువుల షెడ్డులు, ఇంకుడు గుంతల నిర్మాణం పనుల్ని చేపట్టనున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పేరిట సోమవారం ప్రారంభించనున్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నారు. ఆగష్టు 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ..మిగతా 2లో



## దేవరగట్టు కర్రల సమరంలో హింస

### 70 మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

అమరావతి అక్టోబరు 13 (నిఘా న్యూస్) దేవరగట్టు కర్రల సమరంలో హింస చెలరేగింది. కర్నూలు జిల్లాలో ఏటా దసరా రోజున అర్ధరాత్రి జరిగే బన్ని ఉత్సవంలో 70 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ జిల్లా హొళగుంద మండలం దేవరగట్టులో ఏటా విజయదశమి రోజు అర్ధరాత్రి జరిగే కర్రల సమరం ఈసారీ నెత్తురోడింది. హింసకు తావులేకుండా ఈ బన్ని ఉత్సవాన్ని జరుపుకునేలా జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు ఎలాంటి సత్ఫలితాలివ్వలేదు. ఎప్పటిలాగే హింస చెలరేగింది. రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరులో 70 మంది గాయాలపాలయ్యారు. ఏటా నిర్వహించే ఈ బన్నీ ఉత్సవం ఆనవాయితీగా వస్తోంది. ఆలూరు సమీపంలోని దేవరగట్టు వద్ద కొండపై వెలిసిన మాళమల్లేశ్వరస్వామి ఆలయం ఉంది. ఎప్పటిలాగే దేవతా మూర్తులైన మాళమ్మ, మల్లేశ్వరస్వామికి దసరా పర్వదినాన అర్ధరాత్రి 12 గంటలకు కల్యాణం నిర్వహించారు. అనంతరం కొండ పరిసర ప్రాంతాల్లో పాదాలగట్టు, రక్షపడ, శమీవృక్షం, ఎదురు బసవన్న గుడి మీదుగా దివిటీల వెలుతురులో విగ్రహాలను ఊరేగించారు. ఈ ఉత్సవ విగ్రహాలను ..మిగతా 2లో

## జనసేనకు తిరిగొచ్చిన ఎమ్మెల్యే!

### 2019లో జనసేన నుండి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యే
### అనంతరం వైసీపీలో చేరిన రాపాక వరప్రసాద్
### వైసిపి నుండి దక్కని ఎమ్మెల్యే సీటు
### పార్లమెంటుకు పోటీ చేసి ఓడిన వైనం



అమరావతి అక్టోబర్ 13 (నిఘా న్యూస్): ఏపీ రాజకీయాల్లో రసవత్తరమైన సంఘటన చోటు చేసుకుంది. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని జనసేన పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యేగా రాపాక వరప్రసాద్ అప్పట్లో సంచలనం సృష్టించారు. జనసేన నుంచి ఒకే ఒక్క ఎమ్మెల్యే కావడంతో అధికార పార్టీ వైసీపీతోనే సన్నిహితంగా ఉన్నారు. జనసేనను వీడి వైసీపీలో కూడా చేరారు. ఇప్పుడు ఇన్ని రోజుల తర్వాత రాపాక మళ్లీ జనసేన నిర్వహించిన ఓ సమావేశంలో కనిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కోనసీమ జిల్లా మలికిపురంలో కూటమి పార్టీలు నిర్వహించిన క్రియాశీలక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాజోలు జనసేన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ఇదే సమావేశానికి రాజోలు మాజీ ఎమ్మెల్యే అయిన రాపాక హాజరయ్యారు. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను రాపాక కలవడం ఇది రెండోసారి. దీంతో రాజోలు నియోజకవర్గంలో దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. త్వరలోనే వైసీపీకి రాజీనామా చేస్తానని రాపాక వరప్రసాద్ ప్రకటించారు. ఇదే విషయాన్ని పార్టీ పెద్దలకు తెలియ జేశానని తెలిపారు. అనివార్య కారణాల వల్ల జనసేన నుంచి వైసీపీలోకి వెళ్లాల్సి వచ్చిందని వివరించారు. వైసీపీలో చేరిన తర్వాత పార్టీ అధిష్ఠానం ఆదేశాలను పాటించానని చెప్పారు. కానీ 2024 ఎన్నికల్లో తనను కాదని రాజోలు నుంచి ..మిగతా 2లో

## రెండు దాడి కేసులు సీఐడీకి బదిలీ

### సంచలన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి అక్టోబర్ 13 (నిఘా న్యూస్): తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసులను సీఐడీకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విచారణ వేగంగా జరిగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల్ని విచారిస్తున్న తాడేపల్లి, మంగళగిరి పోలీసులకు పని ఒత్తిడి కారణంగా విచారణలో జాప్యం జరుగుతోంది. పైగా ..మిగతా 2లో

## నిర్మాణ స్థలంలో కూలిన గోడ

### తొమ్మిది మంది కూలీలు మృతి

అహ్మదాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్) ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో గోడ, మట్టి దిబ్బలు కూలాయి. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది కార్మికులు మరణించారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను బయటకు తీశారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడి పట్టణం సమీపంలోని జసల్‌పూర్ గ్రామంలో స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నాడు. శనివారం అక్కడ ట్యాంక్ ..మిగతా 2లో





## కానిస్టేబుల్ ఆత్మహత్య

**మహబూబాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ కలెక్టరేట్ లో ట్రెజరి స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న గుండెబోయిన శ్రీనివాస్ అనే హెడ్ కానిస్టేబుల్ గన్ తో కాల్చుకొని ఆత్మహత్య. 1990 బ్యాచ్ కి చెందిన జి శ్రీనివాస్. ఎస్ ఎల్ ఆర్ గన్ తో చేస్ట్ భాగంలో కాల్చుకొని ఆత్మహత్య ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్.

## కానిస్టేబుల్ సూసైడ్ వీడియో

### బూర్గంపాడు పోలీస్‌స్టేషన్లో సీజ్ చేసిన గంజాయి

### మాయమైన ఘటనలో విచారణ చేపట్టిన అధికారులు

### కానిస్టేబుల్ సాగర్‌ను సస్పెండ్ చేశారు

### తనను బలి పశువు చేశారంటూ ఆత్మహత్య



**బూర్గంపాడు అక్టోబర్ 13(నిఘా న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు ఏన్కూరుకు చెందిన భూక్యా సాగర్ అనే కానిస్టేబుల్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో పనిచేసేవారు. ఏడాది జనవరి నెలలో బూర్గంపాడు పోలీస్‌స్టేషన్లో పలు కేసుల్లో సీజ్ చేసిన గంజాయి మాయమైన ఘటనలో విచారణ చేపట్టిన అధికారులు కానిస్టేబుల్ సాగర్ ను బాధ్యుడిని చేస్తూ సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో గంజాయి చోరీ కేసులో తనను బలి పశువును చేశారంటూ ఆరోపిస్తూ దసరా పండుగ రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతూ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో పని చేసిన ఎస్సైలు సంతోష్,రాజ్ కుమార్ లు, బూర్గంపాడుకు చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు గొనెల నాని అనే వ్యక్తితో కలిసి గంజాయిని అమ్ముకున్నారని సాగర్ పేర్కొన్నాడు. గంజాయి మాయమైన విషయంలో ఎస్ఐల పాత్ర ఉందని వారిని వదిలేసి తనపై చర్యలు తీసుకోవడంతో మనస్థాపానికి గురయినట్లు సాగర్ సూసైడ్ సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. తన స్వగ్రామమైన ఏన్కూరులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వైద్యం కోసం సాగర్ ను ఖమ్మం అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు-బీటీ రోడ్లకు మోక్షం

మొదటి పేజీ తరువాయి...

13 వేల 326 గ్రామ పంచాయితీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించారు. దీనికి వరల్డ్ రికార్డ్ దక్కింది. అప్పటి సభల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు పల్లెల్లో పనులు చేపడుతున్నారు.

**14 నుంచి 20 వరకు 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు' - పవన్ ఆదేశాలు**

పల్లె పండుగ కార్యక్రమంలో రూ. 4,500 కోట్లు నిధులతో 30 వేల పనులు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధమైంది. కార్యక్రమ నిర్వహణపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులు, జిల్లాల కలెక్టర్లతో కొద్దిరోజుల క్రితం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 14 నుంచి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లెపండగ-పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అన్ని రకాల పనులకు భూమి పూజ చేయాలని సూచించారు. శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, సర్పంచులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3వేల కి.మీ. సిమెంట్ రోడ్లు, 500 కి.మీ. బీటీ రోడ్లు, 65 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు, 25 వేల నీటి కుంటలు, 22 వేల 525 గోకులాలు నిర్మించనున్నారు. అలాగే 30 వేల ఎకరాల్లో నీటి నిల్వకు ఉపయోగపడే ట్రెంచులను తవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే 200 కి.మీ. సిమెంట్ రోడ్లు, 50 కి.మీ. బీటీ రోడ్లు, 53,257 ఎకరాల్లో హార్టికల్చర్, 11,512 ఫార్మ్ పాండ్లు, 1900 గోకులాలు, 20,145 ఎకరాలలో ట్రెంచులు పూర్తి చేశారు. మిగతా పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయనున్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో ఉపాధి హామీ పనుల ఉపయోగంపై ప్రజలకు తెలియజేస్తారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2024-25 సంవత్సరంలో చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలు తెలియపరిచే సిటిజెన్ నాలెడ్జ్ బోర్డు ఏర్పాటు చేస్తారు.

## ఇవాళ నేను తల్వార్ పట్టుకున్నా... రేపు మీరు పట్టుకోవాలి

మొదటి పేజీ తరువాయి...



సద్దుల బతుకమ్మ వేడుకల్లో సమయం దాటిన తర్వాత కూడా పెద్ద ఎత్తున డీజే సౌండ్స్ పెట్టుకుని నృత్యాలు చేయటంపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. మేయర్ విజయలక్ష్మితో పాటు ఈవెంట్ నిర్వాహకుడు, డీజే సౌండ్స్ నిర్వాహకుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకల సమయంలో డీజేలు పెట్టటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే హైదరాబాద్‌లో డీజేలను నిషేధించిన విషయం తెలిసిందే. అయితే బతుకమ్మ వేడుకల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి డీజేలు పెట్టటటమే కాకుండా తల్వార్ పట్టుకొని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. " కొందరు ఓర్వలేక పోలీసులను ఉసిగొల్పినా అక్క ఉన్నంతవరకు ఎవ్వరూ కూడా భయపడనక్కర్లేదు. పోలీసులు వచ్చినా ఏం చెయ్యలేరు నేనున్నా... ఇవాళ ఈ తల్వార్ నేను పట్టుకున్నా.. రేపు మీరు పట్టుకోవాలి. అంటూ గద్వాల విజయలక్ష్మి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సామాన్య ప్రజలకు ఒక రూల్, మేయర్‌కు ఒక రూలా అంటూ నగరవాసుల నుంచి నెట్టింట పెద్ద ఎత్తున ప్రశ్నలు వెల్లువెత్తాయి. దీంతో ఈ వ్యవహారంపై స్పందించిన హైదరాబాద్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు.

# జుగుప్సాకరంగా నేతల భాష

## రాజకీయ నేతల భాష మారాలి: కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీల వారీగా కార్యక్రమాలు జరిగేవని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో అన్ని వర్గాలు కార్యోన్ముఖులై అడుగు ముందుకు వేయడానికి అలయ్ బలయ్ ఒక కారణమని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా, దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయని, అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది బండారు దత్తాత్రేయ మాత్రమే అని సీఎం చెప్పారు. అలయ్ బలయ్‌ను ఘనంగా నిర్వహిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వారసురాలు బండారు విజయలక్ష్మికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించటం నిజంగా అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి సంబంధించిన కార్యక్రమం కావడంతో కాంగ్రెస్ పార్టీలోని నేతలమంతా తరలివచ్చినట్లు సీఎం రేవంత్ వెల్లడించారు

**బీజేపీ వర్సెస్ కాంగ్రెస్**

ప్రతి ఏటా దసరా పండగ మరునాడు రాజకీయాలకు అతీతంగా బండారు దత్తాత్రేయ నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం ఈ ఏడాది కూడా నాంపల్లి ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో వైభవంగా జరిగింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. అయితే ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమంలో ఒక ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ మంత్రుల మధ్య స్టేజ్ పైన పొలిటికల్ డైలాగ్స్ పేలాయి. అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ నేతలపై పరోక్షంగా చేసిన వ్యాఖ్యలతో ఈ డైలాగ్ వార్ ప్రారంభమైంది. ప్రస్తుతం రాజకీయ నాయకులు చేస్తున్న విమర్శలు హద్దుమీరుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నాయకుల ప్రసంగాల్లో, భాషలో మార్పు రావాలని ఆకాంక్షించారు. విమర్శించుకుందాం కానీ, ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడకండి అంటూ కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు ఘర్షణ పడొచ్చు కానీ ఎన్నికలయ్యాక ప్రజల శ్రేయస్సే ముఖ్యమని హితవు పలికారు. పార్టీలు విమర్శించుకుంటున్న విధానాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరోక్షంగా కాంగ్రెస్ నాయకులపై కౌంటర్లు వేశారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇన్ డైరెక్టుగా కౌంటర్ వేశాడు. రాజకీయాల్లో భాష ముఖ్యమని.. వేరేవాళ్లకు ఇబ్బంది కలగకుండా ఉండాలన్నది నిజనేనని పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. అయితే మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా స్వీయ నియంత్రణ అవసరమంటూ కౌంటర్ వేశారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా మాట్లాడేలా దత్తాత్రేయ చొరవ చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు.

**చంద్రబాబు - రేవంత్ కృషి చేయాలి - హర్యానా గవర్నర్**

"తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసిమెలిసి రాష్ట్రాల అభివృద్ధి కోసం పని చేయాలి. రాజకీయాలకు అతీతంగా పరస్పరం సహకరించుకోవాలి. ఐకమత్యంతో ముందుకు వెళ్లాలి. దేశంలోనే తెలంగాణ, ఏపీ రాష్ట్రాలను అగ్రస్థానంలో నిలపాలి. రాజకీయాలకు సంబంధం లేకుండా 2005లో అలయ్ బలయ్ ప్రారంభించాను. ప్రేమ, ఆత్మీయత, ఐక్యత చాటి చెప్పాలన్నదే అలయ్ బలయ్ లక్ష్యమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్, రాజస్థాన్ గవర్నర్ హరిబాబు పగాడే, మేఘాలయ గవర్నర్ సీహెచ్ విజయ శంకర్, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, నటుడు కోట శ్రీనివాసరావు, తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బీబీపాటిల్, సీపీఐ నేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్ తదితరులు హాజరయ్యారు.

**అలయ్ బలయ్ స్పెషల్**

తెలంగాణ రాష్ట్రంలో పర్వ దినాల సందర్భంగా బంధుమిత్రులను కలుసుకునేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమమే అలయ్ బలయ్. ముఖ్యంగా దసరా సందర్భంగా దీన్ని నిర్వహిస్తారు. పండుగ రోజు సాధారణంగా అందరూ ఇంట్లో ఉంటారు కాబట్టి, తర్వాత రోజు బంధుమిత్రులను కలుసుకున్న సందర్భంగా పరస్పర ఆత్మీయాభిమానాలు చాటుకుంటూ కౌగిలించుకొని అలయ్ బలయ్ చెప్పుకుంటారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వానికి అద్దం పట్టేలా ఈ కార్యక్రమం జరుగుతుంది.

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక పేరుతో 2009లో బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్‌ను ప్రారంభించారు. అప్పుడు ఈ కార్యక్రమానికి గవర్నర్ ఎన్డీ తివారీ వచ్చారు. అలయ్ బలయ్‌లో ఏర్పాటు చేసిన వివిధ కళారూపాలను చూసి ముగ్ధుడైన అప్పటి గవర్నర్ ఎన్‌డీ తివారీ.. పాటలు పాడారు. ప్రజాకవి గోరటి వెంకన్న తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని వివరిస్తూ పాటలు పాడారు. లయబద్ధంగా చిందేస్తూ అందర్నీ ఉర్రూతలూగించారు. అలయ్ బలయ్‌లో తెలంగాణ జానపద కళారూపాలు ఒగ్గుకథలు, గోండు నృత్యం, పీర్లు, గొర్ల కాపరులు, పోతరాజులు, సాధ్యశూరులు, బోనాలు, బంతిపూల బతుకమ్మలు, గంగిరెద్దులు, సీతమ్మ జడకొప్పులు వంటి వాటితోపాటు కోలాటాలు, భజనకీర్తనలు, సన్నాయి బాజాలు, జమిడిక మోతలు, ఘటాలు, వంటివి ఆకట్టుకుంటాయి. తెలంగాణ వంటలు సద్ద అప్పలు, జొన్నరొట్టెలు, మక్కగారెలు, మాలీదా, యాట వేపుడు, నాటు కోడి పులుసు, పొట్టు రొయ్యలు, గుడాలు, బుడాలు, అటుకుల చుడువా వడ్డిస్తారు. ఈ ఏడాది నిర్వహించిన అలయ్ బలయ్‌లో అతిథుల కోసం సుమారు 150 వంటకాలను వడ్డించడం విశేషం

## జనసేనకు తిరిగొచ్చిన ఎమ్మెల్యే!

మొదటి పేజీ తరువాయి...

గొల్లపల్లి సూర్యారావుకు టికెట్ ఇచ్చారని తెలిపారు. ఇష్టం లేకపోయినా తనను అమలాపురం నుంచి ఎంపీగా పోటీచేయించారని పేర్కొన్నారు. ఏ పార్టీలో చేరేది త్వరలోనే చెబుతానని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి జనసేన తరఫున గెలిచిన రాపాక అప్పుడు వైసీపీతో కలిసిపోయారు. 2024 వైసీపీ నుంచి అసెంబ్లీ టికెట్ ఆశించారు. కానీ గొల్లపల్లి సూర్యారావుకు వైసీపీ టికెట్ ఇచ్చింది. అలాగే అమలాపురం నుంచి రాపాకకు ఎంపీ టికెట్ ఇచ్చారు. కానీ అమలాపురంలో రాపాకకు అంతగా పట్టులేకపోవడంతో అందులో ఘోర పరాభవం చెందారు. దీంతో ఎన్నికల తర్వాత రాపాక టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కూటమి పార్టీలు నిర్వహించిన సమావేశంలో పాల్గొనడం గమనార్హం.

## రెండు దాడి కేసులు సీఐడీకి బదిలీ

మొదటి పేజీ తరువాయి...




ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేయడంతో స్థానిక పోలీసులకు అక్కడకు వెళ్లిరావడం ఇబ్బంది అవుతోంది. వీటి దృష్ట్యా విచారణ సజావుగా, వేగంగా జరిగేందుకు సీఐడీకి అప్పగించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రెండు ప్రధాన ఘటనలకు సంబంధించిన కేసుల్ని కూటమి ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. 2021 సెప్టెంబర్ 17న గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్టపై చంద్రబాబు నివాసంపైకి జోగి రమేష్ తన అనుచరులతో కలిసి దాడికి వెళ్లారు. అడ్డుకున్న టీడీపీ శ్రేణులపై దాడికి తెగబడ్డారు. అయితే ఈ వ్యవహారంలో పోలీసులు ఇరు వర్గాల పైనా కేసులు నమోదు చేశారు. టీడీపీ నేతలపై %ాజ% అట్రాసిటీ సెక్షన్లు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు, వైఎస్సార్సీపీ వారి జోలికి వెళ్లలేదు. అలాగే మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై 2021 అక్టోబర్ 19న వైఎస్సార్సీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. ఈ ఘటనపై మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. 70 మంది ఈ దాడిలో పాల్గొన్నట్లు ఎఫ్ఐఆర్ నమోదైనా కేసు విచారణ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రెండు కేసుల విచారణ మొదలైంది. టీడీపీ కార్యాలయం దాడి కేసుని మంగళగిరి గ్రామీణ పోలీసులు విచారిస్తున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌తోపాటు 25 మంది వైఎస్సార్సీపీ నేతలను అరెస్టు చేశారు. లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్‌ను విచారించారు. చంద్రబాబు నివాసంపై దాడి కేసుని విచారిస్తున్న తాడేపల్లి పోలీసులు మాజీమంత్రి జోగి రమేష్ తోపాటు పలువురిని విచారించారు. కొందరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అయితే కేసుల విచారణ అనుకున్నంత వేగంగా ముందుకు సాగడం లేదు.

తాడేపల్లి, మంగళగిరి పోలీసులకు ఇతర కేసులతో పాటు బందోబస్తు విధులు ఎక్కువగా ఉంటున్నాయి. రాజధాని ప్రాంతం కావడం తరచుగా ఏవో కార్యక్రమాలు, ప్రముఖుల పర్యటనలతో సరిపోతోంది. ఈ రెండు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు కావడంతో వారిని విచారణకు పిలిచినప్పుడు శాంతిభద్రతల సమస్య వస్తోంది. వారిని కలిసేందుకు పార్టీ కార్యకర్తలు వస్తుండటంతో ఎక్కువ మంది పోలీసులను విధుల కోసం కేటాయించడం ఇబ్బందవుతోంది. దీని వల్ల కేసుల విచారణ వేగంగా ముందుకు సాగడం లేదు. ఈ కారణాలతో 2 కేసులను సీఐడీకి బదిలీ చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది.

ఈ రెండు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నది వైఎస్సార్సీపీ నేతలు, ఆ పార్టీ కార్యకర్తలే కావడంతో విచారణ సమగ్రంగా జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. పోలీసులు నిందితులను పట్టుకోవటం కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. హైదరాబాద్, బెంగళూరుతోపాటు దిల్లీలోనూ కొందరు తలదాచుకున్నారు. వీరిని అరెస్టు చేసేందుకు అక్కడకు వెళ్లాలంటే పోలీసులు ఎస్పీ అనుమతి తీసుకోవాలి. వేరే ప్రాంతాలకు వెళ్లడం వారికి ఇబ్బందవుతోంది. పొరుగు రాష్ట్రాల్లో నిందితులను అరెస్టు చేస్తే అక్కడి కోర్టుల్లో హాజరుపరచి వారెంట్‌పై రాష్ట్రానికి తీసుకురావాలి. అలాగే వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేయడంతో విచారణ కోసం పోలీసులు దిల్లీ వెళ్లాల్సి వస్తోంది. ప్రతిసారి విచారణకు సీఐ, ఎస్ఐ, లాయర్లు వెళ్లడం సాధ్యం కావడం లేదు. అదే సీఐడీకి కేసు అప్పగిస్తే వారు ఎక్కడికైనా వెళ్లే అధికారం ఉంటుంది. నిధుల సమస్య రాదు.

గుంటూరు జిల్లా కేంద్రంలో విచారణ జరుగుతుంది కాబట్టి అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉంటారు. అందుకే సీఐడీకి కేసులు బదిలీ చేస్తే విచారణ సజావుగా, వేగంగా జరిగే అవకాశముందని సర్కారు భావించింది. స్థానిక పోలీసులతో చర్చించిన మీదట ఉన్నతాధికారులు ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించారు. అన్నింటినీ పరిశీలించి ప్రభుత్వం సీఐడీకి కేసుల విచారణ అప్పగించింది. పోలీసులు ఇప్పటికే ఈ రెండు కేసులపై విచారణ చాలా వరకు పూర్తి చేశారు. విచారణ ఇంకా వేగంగా జరగాలన్నా, వ్యవహారాన్ని కొలిక్కి తేవాలన్నా ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పుడు సీఐడీకి కేసులు బదిలీతో ఇప్పటి వరకు జరిగిన విచారణ వివరాల్ని వారికి అందజేయాల్సి ఉంటుంది. మంగళగిరి సబ్ డివిజనల్ అధికారులు సోమవారం నాడు సీఐడీ అధికారులకు సంబంధిత ఫైళ్లను అందజేస్తారని సమాచారం.

## మెడికల్ కాలేజీకి సాయిబాబా భౌతిక కాయం

### కుటుంబ సభ్యుల ప్రకటన



**హైదరాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, పౌర హక్కుల ఉద్యమకారుడు జీఎన్ సాయిబాబా (54) శనివారం రాత్రి హైదరాబాద్ నిమ్స్‌లో కన్నుమూశారు. సాయిబాబా మృతదేహాన్ని ఆయన కోరుకున్న విధంగా మెడికల్ కాలేజీకి దానం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మావోయిస్టు సంబంధాలు ఉన్నాయన్న అభియోగాల కేసులో హైకోర్టు నిర్దోషిగా ప్రకటించడంతో మార్చి నెలలో ఆయన విడుదలయ్యారు. సాయిబాబా భౌతికకాయాన్ని ఆయన బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల నివాళులర్పించేందుకు సోమవారం హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఉంచనున్నట్లు తెలిపారు. ఆయన కళ్లను ఇప్పటికే ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిబాబా మృతిపట్ల 'ఎక్స్' వేదికగా ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా మృతి పట్ల తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సంతాపం తెలిపారు. " మానవ హక్కుల ఉద్యమకారుల సంఘానికి సాయిబాబా మరణం తీరని లోటు. అణగారిన ప్రజలకు జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా, స్వేచ్ఛకు ముప్పు ఏర్పడినప్పుడు ఆయన అవిశ్రాంతంగా పోరాడారు. అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పౌర హక్కులను కాపాడటంలో ఆయన చూపిన ధైర్యం చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నా"అని ఎక్స్‌లో తెలిపారు. మాజీ ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. హక్కుల ఉద్యమకారుడు మాజీ ప్రొఫెసర్ జీ.ఎన్. సాయిబాబా అకాల మరణం బాధాకరం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. దేశంలోని ప్రజా ఉద్యమాలకు మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు" అని 'ఎక్స్' తెలిపారు.



## దేవరగట్టు కర్రల సమరంలో హింస

మొదటి పేజీ తరువాయి...

దక్కించుకోవడం కోసం 5 గ్రామాల ప్రజలు ఓ వర్గంగా, మరో 3 గ్రామాల ప్రజలు ఇంకో వర్గంగా ఏర్పడి కర్రలతో సమరానికి దిగుతారు. మాళమ్మ, మల్లేశ్వర స్వామివార్లు రాక్షస సంహారం చేసిన తర్వాత బన్ని ఉత్సవం నిర్వహిస్తారు. తమ ఇలవేల్పు దైవాన్ని స్వాధీనం చేసుకోవటం కోసం నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల ప్రజలు ఓ జట్టుగా ఆలూరు, సుళువాయి, ఎల్లార్తి, అరికెర, నిద్రవట్టి, బిలేహాల్ గ్రామాల ప్రజలు మరో జట్టుగా ఏర్పడి కర్రలతో తలపడ్డారు. ఇందులో ఇరు వర్గాలవారు తీవ్రంగా గాయపడ్డారు. కర్రల సమరాన్ని చూడటానికి రాష్ట్రం నుంచే కాక కర్ణాటక నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. బన్ని ఉత్సవంలో హింసను నివారించేందుకు 800 మంది పోలీసులు మోహరించినా ఫలితం లేకుండా పోయింది. దేవగట్ట పరిసరాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్ఠం చేసినా రక్తం చిందింది. గాయపడ్డవారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మండలిలో ప్రతిపక్ష నేతగా... బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనా చారికి బాధ్యతలు

**హైదరాబాద్ అక్టోబర్ 13 (నిఘా న్యూస్)** తెలంగాణ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మధుసూదనా చారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ప్రతిపక్షనేతగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనకి అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే మధుసూదనాచారిని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులు కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ బండా ప్రకాశ్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్సీలు మధుసూదనాచారికి శుభాంక్షలు తెలిపి, శాలువాలతో సత్కరించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన మధుసూదనాచారికి కౌన్సిల్‌లో జరిగిన కార్యక్రమంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్మాణ స్థలంలో కూలిన గోడ

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణం కోసం 16 అడుగుల లోతు గొయ్యి తవ్వారు. అయితే పక్కన ఉన్న గోడ కూలడంతోపాటు మట్టి పెళ్లలు ఆ కూలీలపై పడ్డాయి. దీంతో కూలీలు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. రెండు గంటలపాటు సహాయక చర్యలు చేపట్టారు. తొమ్మిది మంది కూలీల మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. మృతులంతా 20 నుంచి 30 ఏళ్ల వయస్కులని, ఇద్దరు మహిళలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మరణించిన వారిలో ఎక్కువ మంది గుజరాత్‌లోని దాహొద్‌కు చెందినవారని, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు కూడా ఉన్నారని చెప్పారు. మరోవైపు గుజరాత్ సీఎంతోపాటు ప్రధాని మోదీ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం ఇవ్వనున్నట్లు పీఎంవో కార్యాలయం పేర్కొంది.

## ఎమ్మెల్యే సబితను కలిసిన బిఆర్ఎస్ నేతలు



**బాలాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు దసరా పండుగను పురస్కరించుకొని కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి జమ్మి ఆకును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా దీపలాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజు, దిండు మహేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

*-ఉప్పల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

## వెంకటాపురం యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



**వలిగొండ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామీ యూత్ (ఎస్ఎంఎల్ఎన్ఎస్) లోని గత కార్యవర్గం (అధ్యక్ష కార్యదర్శుల) పదవి కాలం ముగిసినందున నూతన అధ్యక్ష కార్యదర్శుల సభ్యులను ఎన్నుకొన్నారు. యూత్ అధ్యక్షుడుగా జక్కల మహేష్, గౌరవ అధ్యక్షుడుగా కర్ణకంటి కృష్ణ, ఉపాధ్యక్షుడుగా జక్కల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బరిశెట్టి సతీష్, కార్యదర్శిగా జక్కల సాయి తేజ, కోశాధికారిగా కంబలపెల్లి మధు, సహాయ కార్యదర్శిగా వొల్లెం నరేష్ ను యూత్ సభ్యులందరూ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో జమ్మి పూజ



**మల్లాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లోని అన్నపూర్ణ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టు పూజా కార్యక్రమాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. విజయదశమి రోజు జమ్మి చెట్టును పూజించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు కేశవరం ఆంజనేయులు, బి.శ్రీనివాసరావు, అధ్యక్షులు నరసింహ గౌడ్, గోపు రాజేష్, మాజీ అధ్యక్షులు భద్రయ్య, ఆంజనేయ ప్రసాద్, కృష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ఘనంగా దసరా ఉత్సవాలు

### భారీగా తరలి వచ్చిన పట్టణ ప్రజలు





**ఉప్పల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీగా ఉత్సవాలు జరిగాయి. ఉప్పల్ మున్సిపల్ మైదానంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరమేశ్వరరెడ్డి అధ్యక్షతన దసరా ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా రావణ దహన జమ్మి పూజ,పాలపిట్ట దర్శనం, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య సలహాదారుడు పాశికంటి నాగరాజు విశిష్ట అతిథులుగా పుర ప్రముఖులు దుబ్బ నరసింహారెడ్డి రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, కందికంటి అశోక్ గౌడ్ సల్ల రాజి రెడ్డి బజార్ జగన్నాథ్ గౌడ్, బజారు పాండు గౌడ్ తెల్కల మోహన్ రెడ్డి పూజల ప్రభాకర్, బాకారం లక్ష్మణ్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బిక్కుమళ్ల అంజయ్య గుప్తా, తౌఫిక్, ఈగ అంజయ్య, లూకాస్, రఫీక్, జలీల్ పాషా, గౌరిగ ఐలయ్య, జన్ని రఘు కురుమ సోమ్, జంగయ్య, అమరేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట లో దసరా సమ్మేళనం

- పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మాజీ ఎంపీ విహెచ్





**అంబర్ పేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో దసరా సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా 25 అడుగుల పది తలల రావణాసురుడి బొమ్మను దహనం చేశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు చేతుల మీదుగా రావణ దహన కార్యక్రమం జరిగింది. అంతకు ముందు మున్సిపల్ గ్రౌండ్‌లో రాజమండ్రి కళాకారులు తయారుచేసిన వివిధ రకాల బాణసంచాను కన్నుల పండువగా పేల్చారు. ఈ సమ్మేళనానికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ దసరా సమ్మేళనంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కావ్య కిషన్ రెడ్డి, కార్పొరేటర్లు పద్మ, విజయ్ కుమార్ గౌడ్, వై.అమృత,ఉమా రమేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు నారాయణస్వామి, పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు.

## హరిహర క్షేత్రంలో.. మూలవిరాట్, ఉప ఆలయాల యంత్ర ప్రతిష్ట



**చిలుకానగర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం హరిహర క్షేత్రం చిలుకానగర్ లో విజయదశమి దసరా పండుగ సందర్భంగా బ్రాహ్మణోత్తములో నిర్ణయించిన శుభముహూర్తాన చిలుకేశ్వర స్వామివారి మూలవిరాట్టు శంకుస్థాపన, ఉప ఆలయాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమం భక్త మహాశయుల సమక్షంలో చిలుకా నగర్ శివా లయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గీత, ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి మూలవిరాట్ శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, చిల్కానగర్ వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, బురుగుల రమేష్ గౌడ్, జల్లి మోహన్, బోడ విద్యాసాగర్, ఆడెపు అంజయ్య, షామీర్పేట చంద్రయ్య, బలరాం, మాస శేఖర్, జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్, సంగి స్వామి యాదవ్, గౌరయ్య, గ్రామ పెద్దలు భక్తులు పూజలో పాల్గొన్నారు.

## పాకాల సిపిఎం ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రావు



**చంద్రగిరి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పంచాయతీ భారతం మిట్టలో ఉన్న సిపిఎం కార్యాలయంలో ముని ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా నాయకురాలు హేమలత ఆధ్వర్యంలో సిపిఎం మహాసభ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాకాల మండల సిపిఎం ప్రధాన కార్యదర్శిగా కె.మధుసూదన్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కమిటీ సభ్యులుగా సాత్యకి, ప్రసాద్, లక్ష్మయ్య, నరేంద్ర, సుగుణమ్మలను ఎన్నుకున్నారు. మహాసభలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, నూతన పెన్షన్లను ఇచ్చి పేదలను ఆదుకోవాలని సమావేశంలో తీర్మానించారు. సిపిఎం నూతన కార్యవర్గానికి జిల్లా నాయకులు, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరా సెలవుల్లో ముగిసిన యోగా శిక్షణ తరగతులు



**వలిగొండ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారంలో బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే జ్యోతి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగా గురువు రాదారపు మల్లేశం ఆధ్వర్యంలో దసరా సెలవుల్లో భాగంగా వందమంది విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యోగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న దాదాపు 100 మంది బాల బాలికలు హాజరైనారు. ఈ యోగా శిక్షణ శిబిర నిర్వహణకు సహకరించిన ఏలే జ్యోతి చంద్రశేఖర్ ను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్బు నారాయణ, కాసుమల్ల శేఖర్, తుర్కపల్లి సురేందర్, చెరుకు దానయ్య, పబ్బు రమేష్, వీరమల్ల బాషయ్య, బైరు మల్లేశం, కట్టా దానయ్య,వీరమల్ల లింగస్వామి, చెరుకు బాలకృష్ణ, చెరుకు ప్రేమ్ కుమార్, వీరమల్ల శ్రీశైలం, బుంగమట్ల రామస్వామి, రాసమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే



**కారేపల్లి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఉసిరికాయలపల్లి గ్రామంలో వెలిసి ఉన్న కోట మైసమ్మ అమ్మవారిని వైరా ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా దర్శించుకుని వైరా నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో పాడిపంటలతో అమ్మవారి దయతో అన్నింటా విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నారు. సహచర ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీ పర్సా పట్టాభి రామారావు, ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికారు. దర్శనమనంతరం వివిధ శాఖల అధికారులతో పోలీసు సిబ్బందితో ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని అధికారులను కోరారు. ముగ్గురు మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లుగా వాటన్నిటికీ అమ్మవారి దయ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడి తల్లి సంతాప సభలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కాన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ,పాక పుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, మండల కార్యదర్శి మందుల నాగరాజు, వెంకటేశం, యువమోర్చా జనరల్ సెక్రెటరీ శివ, మాటూరు పెద్ద కిట్టు, ఎలిమినేట్ వెంకటేశం, గంగదారి దయాకర్, రామ నర్సు, తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

## దివ్యాంగులకు విద్యుత్ వాహనాలు అందజేసిన సబిత



**పహాడీషరీఫ్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాధత్ నగర్, తుర్ కాలానికి చెందిన దివ్యాంగులకు ఎలక్ట్రిక్ వాహనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపాలిటిని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ జల్ పల్లి అభివృద్ధి జరుగకుండా అడ్డుకుంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామీద్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**కారేపల్లి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** సింగరేణి గ్రామపంచాయతీ ఒకటో వార్డుకు చెందిన కొప్పెర ధనమ్మ గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వెంటనే స్పందించిన గౌసిద్దీన్ వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి అండదండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ మెంబర్ సత్యనారాయణ ఖలీలులా ఖాన్ అబ్దుల్ ఆయత్ బాణాల రాము గంగరబోయిన లక్ష్మి కాంతమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కారేపల్లి సంతలో తేనెటీగల దాడి



**కారేపల్లి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన కారేపల్లి సంతలో ఆదివారం కొంతమంది ఆకతాయిలు సమీపంలోని చెట్టుపై ఉన్న తేనెటీగలపై రాళ్లు విసిరారు. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు సంతలో పలు వస్తువుల జంతువుల విక్రయాల కోసం వచ్చిన వ్యాపారస్తులపై దాడి చేశాయి. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలు కాగా కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మూడు మేకలు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ప్రాణపాయ స్థితిలో ఇంకా ఐదు మేకలు ఉన్నట్లు తెలిసింది. మేకలు మృతి చెందడంతో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు.

## రడం శ్రీను, ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి

### శ్రామిక స్పందన జాతీయ కార్యదర్శి షేక్ షావలి





**జవహర్ నగర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ప్రజాకవి, కళాకారుడు రడం శ్రీను ఖమ్మంలోని, జాగ్రుతి హస్పటల్ లో చికిత్స పొందుతూ అక్టోబర్-12న తెల్లవారు జామున తుదిశ్వాస వదిలితే, అదేరోజు సాయంత్రం 8 గంటల 30 నిముషాలకు ప్రొఫెసర్ జీ.ఎన్.సాయిబాబా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యానికి గురై శనివారం కన్నుమూశారని, వీరి మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. వీరిద్దరికి భారత కార్మిక సంఘాల సమాఖ్య(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి విప్లవ జోహార్లు తెలియజేస్తున్నట్లు ఆదివారం పంపిన ప్రకటనలో తెలిపారు.

## ఉర్సు ఉత్సవాలకు బందోబస్తు: ఎస్ఐ



**నారాయణపేట, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని తఖి బాబా దర్గా వద్ద ఉర్సు జరుగుతున్నందున అక్కడ బందోబస్తు ఏర్పాట్లను ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించారు. దర్గా దగ్గర ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉర్సు ఉత్సవాలుశాంతియుతంగా జరుపుకోవాలని మత పెద్దలకు సూచించారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024 డీఎస్సీ ఫలితాల్లో దిల్ సుఖ్ నగర్ లోని రామయ్య కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించి అత్యధిక ఉద్యోగాలు తమ కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకున్న వాళ్లే ఉద్యోగాలు సాధించారని రామయ్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సిరికొండ లక్ష్మి నారాయణ అన్నారు.

*-దిల్సుఖ్ నగర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

## వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర



**తూప్రాన్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని దేవి గార్డెన్ లో గత తొమ్మిది రోజులుగా నిరంతరం పూజలు అందుకుని పదవ రోజున నిమజ్జన కార్యక్రమంలో శ్రీ శ్రీ మహిసాసుర మర్ధిని దుర్గా దేవి కొలువుదీరింది. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవత రూపంలో అవతరించి తూప్రాన్ పట్టణ ప్రజల చేత పూజలు అందుకొని కోరి చేరిన వారి కోరికలను తీర్చే దుర్గాదేవిగా అవతరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవి గార్డెన్ నుండి తూప్రాన్ పురోహితులు రాజు పంతులు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు.

## వాసవీ మాత వసంతోత్సవం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** స్థానిక మెయిన్ బజార్ లో వున్న అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ఏకాదశి సందర్భంగా ఆదివారం అమ్మవారికి వాసవీ మాత అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతోత్సవం నిర్వహించి, వాసవీ మాతకు పురవీధులలో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి గ్రామంలో పూజలు చేస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

### సొంతూరులో ఎంపీ బైరెడ్డి శబరి దసరా వేడుకలు



**నంద్యాల, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి సభ్యులు, పారిశ్రామికవేత్త, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బైరెడ్డి లతమ్మ తదితరులు సొంతూరు ముచ్చుమరి గ్రామ ప్రజలతో కలిసి విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. జమ్మి చెట్టుకు షమీ పూజలు ఎంపీ శబరి నిర్వహించి, గ్రామస్తులతో కలిసి ఎంపీ శబరి స్వామి వారి గ్రామోత్సవ పల్లకి మోసి జమ్మిచెట్టు ప్రదక్షణ చేసి పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా నందికొట్కూరు పట్టణంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో ఎంపీ శబరి పాల్గొన్నారు.

## ఈదమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**మల్లాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఓల్డ్ మల్లాపూర్ లోని వంద సంవత్సరాల చరిత్ర గల ఈదమ్మ దేవాలయం పునర్నిర్మాణ భూమి పూజ ఆదివారం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతోపాటు మల్లాపూర్ గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ ను కలిసిన గడ్డం రవి



**రామంతాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్, ఎన్ ఆర్ఐ కిరణ్ లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువుల పరిరక్షణ కోసం చేపడుతున్న చర్యలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలు ప్రజా ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు.

# ఎగ్జిబిషన్ లో అధిక ధరలకు టికెట్ల విక్రయాలు

### మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఎగ్జిబిషన్ లో అధిక ధరలకు టికెట్ల విక్రయాలు సరికాదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. ఆదివారం వసంతపేట లోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ గెజిట్ ప్రకారం ఎంట్రీ టికెట్ పెద్దలకు 25, పిల్లలకు 15 వుండగా 100, 59, జెయింట్ వీల్ వంటి సాధనాలు ధరలు కూడా గెజిట్ ప్రకారం కాకుండా 150 రూపాయల వరకు విక్రయించారని వివరించారు. దసరా రోజు దాదాపు 2 కోట్ల రూపాయలు, ఆదివారం దాదాపు 1.5 కోట్ల రూపాయలు, వెరసి మొత్తంగా ఐదు కోట్ల రూపాయల వరకు అదనంగా గెజిట్ ను బేఖాతరు చేసి గుత్తేదారులు సొమ్ము చేసుకున్నారన్నారు. ఇదంతా ఎమ్మెల్యే తనయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కనుసన్నల్లో జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదన్నారు. రిజిస్టర్ ఆఫీసు, ఆర్టీఓ ఆఫీసు, మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో అవినీతి చేయమని ప్రమాణం చేయించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అతని వర్గీయులైన ఎగ్జిబిషన్ గుత్తేదారులతో కూడా ప్రమాణం చేయించాలని వివరించారు. ఈ చర్యకు ఎమ్మెల్యే కు గాని, అతని తనయునికి గాని సంబంధం లేని పక్షంలో అధికంగా ప్రజల నుండి వసూలు చేసిన మొత్తం మున్సిపాలిటీలో చెల్లించాలని తెలిపారు. ఎమ్మెల్యే ప్రమాణాలు చేయించడం మానుకోవాలని సూచించారు. తమకు ఓట్లేసిన ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోటూరు వెంకటేష్, జంగమయ్య పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రాణాలతో చెలగాటం





- ఈత పందెం ఆడిన యువకులు
- ఎదిగిన పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- ముస్తాబాద్ ఎస్ఐ గణేష్.

**ముస్తాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ముగ్గురు యువకులు తాగిన మైకంలో ప్రాణాలను పణంగా పెట్టారు.ఆదివారం జరిగిన ఈ సంఘటన మండల వ్యాప్తంగా చర్చనీయ అంశంగా మారిపోయింది. స్టానికులు అందించిన వివరాల ప్రకారం. ముస్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు సమీపంలోని పెద్దమ్మ టెంపుల్ వద్ద ముగ్గురు యువకులు ఆదివారం ఉదయం మద్యం సేవిస్తూ కూచున్నారు. ఈ క్రమంలో ముగ్గురిలో ఒకరికి దురాలోచన తలెత్తింది. పెద్దమ్మ దేవాలయం నుండి పెద్ద చెరువు కట్ట వరకు ఎవరు ముందుగా ఈత కొడుతూ చేరుకుంటారో తేల్చుకుందామని చాలెంజ్ చేసుకున్నారు. వారు చేసుకున్న చాలెంజ్ ప్రకారం ముగ్గురు యువకులు తాగిన మైకంలోనే ఈతకు సంసిద్ధమయ్యారు.కొంత దూరం ఈత కొట్టిన ముగ్గురిలో నుండి ఇద్దరు యువకులు అలిసిపోయి తిరిగి ఒడ్డుకి చేరుకున్నారు. సుమంత్ నాయక్ అనే యువకుడు మాత్రం అటు గమ్యం చేరుకోలేక. ఇటు ఒడ్డుకి తిరిగి రాలేక చెరువులోని బండరాయిపై చిక్కుకు పోయాడు. అక్కడే ఉన్న ఇద్దరు యువకులు పోలీసులకి సమాచారం అందివ్వడంతో. సంఘటన పోలీసులు చేరుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకొన్న ఎస్ఐ గణేష్, కానిస్టేబుల్ కుమార్ సహాయంతో చేరువులో మిగిలి పోయిన సుమంత్ నాయక్ ని ట్రాక్టర్ ట్యూబ్ ద్వారా ఒడ్డుకి చేర్చి ప్రాణాలతో కాపాడారు. సమయానికి సుమంత్ నాయక్ ని ప్రాణాలతో కాపాడిన కానిస్టేబుల్ కుమార్ ని పలువురు గ్రామస్తులు ప్రశంశించారు. ఇంట్లో ఎదిగిన పిల్లలపై తల్లిదండ్రులు సరైన అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ గణేష్ కోరారు. పిల్లల దినచర్యలపై ఎల్లపుడు నిఘా వేసి వారి బంగారు భవిష్యత్ కి బాటలు వేయాలన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనే కోరిక, తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తెచ్చే పందెం వేసుకోవాలి కాని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్ ఐ సూచించారు.

# రంగసాయిపేటలో రావణ వధ వేడుకలు

- పాలపిట్టలను దర్శించుకోవడం సాంప్రదాయం
- ఉత్సవ సమితి సభ్యులను అభినందించిన మంత్రి కొండ సురేఖ





**వరంగల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఈ రావణవద కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలోని ఉరుసు రంగలీల మైదానం తర్వాత ఈ రంగశాయిపేట లో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం విజయదశమి రోజున సాయంత్రం వరంగల్ నగరంలోని రంగశాయి పేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ వేడుకలలో ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశిష్ట అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక అతిథులుగా జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, శంకేసి శంకర్ రావు లు పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణా సంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణ వధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ రావణవధ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెర కొండ కరుణాకర్ ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి కొక్కొండ భాస్కర్ పరికిపండ్ల రాజేశ్వర్ మండల లక్ష్మయ్య బివి రామకృష్ణ ప్రసాద్ డాక్టర్ కోట శ్రీధర్ కుమార్ నాయిని అశోక్ డాక్టర్ పోతు దర్శనం డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్ పాకాల మనోహర్ బజ్జూరి వీరేశం భక్కి వంశీ కత్తెరపల్లి వేణు పస్తం బిక్షపతి పాకాల రాజేందర్ కంచ రమేష్ ఏలుగు అశోక్ పూసల కిరణ్ గుండు నవీన్ కుమార్ వంగరి శ్రీనివాస్ ఆడెపు రఘు దేవునూరి వెంకటేశ్వర్లు కన్నబోయిన కుమార్ అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శమీ దర్శనం..

# విజయలక్ష్మి అలంకరణతో ముగిసిన దసరా ఉత్సవాలు




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** పట్టణంలో శనివారం విజయదశమి పర్వదినం నాడు విజయలక్ష్మి అలంకరణతో దసరా ఉత్సవాలు ముగిశాయి. పట్టణంలోని మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల, పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, లలితా దేవి రతనాల వేంకటేశ్వరస్వామి (అన్నా చెల్లెలు) ఆలయం, శాస్త్రి నగర్ లోని రుణ విమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయం, సాయినాథాలయం, పెన్నా నది తీరాన వున్న అమృతేశ్వరాలయం, సూపర్ బజార్ లోని చౌడేశ్వరి ఆలయం, వినాయక నగర్ లోని రామలింగ చౌడేశ్వరి ఆలయం తదితర ఆలయాలలో ప్రత్యేకంగా అమ్మవార్లకు విజయలక్ష్మి అలంకరణ నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆయా ఆలయాల నుండి కొర్రపాడు రోడ్డులో శమీ దర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, డ్రమ్స్, కోయ నృత్యాలు, సినీ హీరో డూప్ లతో సినీ గేయాలకు నృత్యాలు, బాణ సంచా పేలుస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఉత్సవ కమిటీ వారు ఈ శమీ దర్శనం నిర్వహించారు. కాగా పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో శివపార్వతుల అలంకరణ నిర్వహించి శమీ దర్శనం యధావిధిగా నిర్వహించారు. రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం వారు విజయలక్ష్మి అలంకరణతో ఆలయం నుండి రామేశ్వరం లోని సాయిబాబా ఆలయం వరకు శమీ దర్శనం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకొని తమను, తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వాసవీ మాత తొట్టి మెరవణి కాగా స్థానిక మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శనివారం రాత్రి 11 గంటల నుంచి పురవీధులలో అమ్మవారి తొట్టి మెరవణి గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం ఎదురుగా బాణ సంచా పేలుళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డ్రోన్ ద్వారా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి పూలమాల సమర్పించారు.

## రావణ దహనంలో ఎమ్మెల్యే మర్రి పూజలు



**మల్కాజిగిరి, అక్టోబర్13 (నిఘా న్యూస్):** విజయదశమి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి మూడు గుళ్ళ వద్ద ఏర్పాటు చేసిన రావణదహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరూ సుబీక్షంగా ఉండాలని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కానుందని త్వరలోనే వాజపేయి నగర్ రైల్వే ఆర్ యు బి నిర్మాణం ద్వారా పరిష్కారం కానున్నది అన్నారు. అలాగే చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డికి అభినందనల వెల్లువ



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూరు క్యాంపు కార్యాలయంలో కుటుంబసభ్యుల మధ్య ఎమ్మెల్యే రంగారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి వారికి పండ్ల బుట్టలు అందచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్,బాస్కరచారి వారికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు, విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యం రెండవ బాల్యం పుస్తకా విష్కరణ




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరులో శనివారం వృద్ధాప్యం రెండవ బాల్యం పుస్తకావిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పుస్తక రచయిత ఏపీ అసెంబ్లీ ఓఎస్డి డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి ప్రొద్దుటూరు వాస్తవుడు, ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఒంటరితనం శాపమని వృద్ధులకు అండగా నిలిచేందుకు ఒక హెల్ప్ లైన్ అవసరమని వృద్ధులకు ఆశ్రమాలకు ప్రభుత్వం నిర్మించాలని వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండడం ఎంత అవసరమో మనమందరం వారికి అండగా ఉండాలని తెలియజేశారు. ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయ సహకారాన్ని అందించిన సి.వి.సుబ్బారావుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ కె.జె.రఘురామిరెడ్డి ఎన్ ఈశ్వర్ రెడ్డి పెన్షన్ అసోసియేషన్ అడ్వైజర్ ఎం.రామ సుబ్బారెడ్డి వి.సుధాకర్ బి.పెంచలయ్య జి.రెడ్డెన్న కవులు కళాకారులు రచయితలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు వికాస్ వర్ధన్ ఎంపిక



**ముస్తాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిలివేరి వికాస్ వర్ధన్ (9వ తరగతి) ఈనెల 4 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ జీ ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఈ నెల 14 వ తేదీ నుండి గద్వాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొనన్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కుంట శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.



**తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా సిరికొండ మధుసూధనచారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కలిసి అభినందనలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఎంబిసి అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్ తదితరులు.**

*-మల్కాజిగిరి, అక్టోబర్13 (నిఘా న్యూస్):*

# బిజెపి పాలన అంతంతోనే హక్కులకు పునర్జీవం

- సాయిబాబా మృతికి సిపిఐ సంతాపం
- బిజెపి నేతలు భయపడి పదేళ్లు

  సాయిబాబాను బంధిగా ఉంచారు

**ఖమ్మం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ప్రముఖ మేధావి, ప్రొఫెసర్ సాయిబాబా మృతిపట్ల భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సాయిబాబా మృతి నవీన కాలపు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఈ తరం సాయిబాబా మృతితో ఓ మేధావిని కోల్పోయిందని ప్రసాద్ తెలిపారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాను చూసి బలమైన ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే బిజెపి నేతలు భయపడి పదేళ్లు బంధిగా ఉంచారని సుదీర్ఘకాలం జైలులో ఉంచడం కారణంగానే ఆరోగ్యం చెడిపోయి సాయిబాబా మృతి చెందారని ప్రసాద్ తెలిపారు. సాయిబాబా మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆయన స్పష్టం చేశారు. అత్యంత క్రూరంగా వ్యవహరించిన వారికి సైతం బెయిల్ లభించినప్పటికీ సాయిబాబాకు బెయిల్ ఇవ్వక పోవడం ప్రభుత్వ కక్ష సాధింపుకు నిదర్శనమన్నారు.సాయిబాబా బాటలో పయనించి ప్రజా చైతన్యానికి కృషి చేయడమే సాయిబాబాకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. మేధావులను బంధీలుగా మార్చడం ప్రజా చైతన్యాన్ని అడ్డుకోవడమేనన్న వాస్తవాన్ని పాలకులు గ్రహించాలని ప్రసాద్ తెలిపారు. మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని 2014లో కేసు నమోదు చేసి తొమ్మిదేళ్ల పాటు జైలులో నిర్బంధించిన బిజెపి ప్రభుత్వం హక్కుల అణిచివేతకు పూనుకుందని ఆయన తెలిపారు. బిజెపి పాలన అంతంతోనే హక్కులకు పునర్జీవం లభిస్తుందని ప్రసాద్ స్పష్టం చేశారు.





విజయదశమి పండుగ సందర్భంగా శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం జరిగిన పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

–సికింద్రాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):

## రావణ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధి బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో జరిగిన దసరా ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా పూజలు జరిపారు. అనంతరం రావణ దహనంలో పాల్గొని ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జంపన్న ప్రతాప్, సదానంద్, అరుణ్ యాదవ్, శరత్, బాలరాజు యాదవ్, ముఖేష్ యాదవ్, మంజుల, గోమతి తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్ గా చేసిన ఎల్. నరసింహ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన గ్రామీణీలు విద్యార్థులు ఉదయాల్లో మహెూన్నత స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి సీనియార్టీ క్రమశిక్షణకు మారు పేరును నిలిచిన ప్రిన్సిపాల్ ఎల్ నరసింహను చాలా సంవత్సరాల తర్వాత హైదరాబాదులోని వారి నివాసంలో ధనంజయ నల్ల మాస కళాశాల పూర్వ విద్యార్థి పుష్పగుచ్ఛం ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే పై దుష్ప్రచారం: కేసు నమోదు

### పాకాల సి.ఐ మద్దయ్య ఆచారి



**చంద్రగిరి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** పాకాల మండలం మొగరాల పంచాయతీ ఎర్రేపకి చెందిన సుమంత్, పలువురు పై పాకాల పోలీస్ స్టేషన్ లో ఆదివారం పాకాల సిఐ మద్దయ్య ఆచారి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పాకాల సిఐ మద్దయ్య ఆచారి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై వాట్సాప్ గ్రూపులలో దుష్ప్రచారం చేస్తూ వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా చేస్తున్నారని పాకాల మండల టిడిపి అధ్యక్షుడు బోయపాటి నాగరాజు ఫిర్యాదు చేశారు. వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

## ఈనెల 14 నుంచి 17 వరకు వర్షాలు



**విశాఖపట్నం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** బంగాళాఖాతంలో ఆవర్తన కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈనెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు కోస్తాంధ్ర రాయలసీమలో వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖలోని వాతావరణ కేంద్రం ఆదివారం తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది దీంతో ఉత్తరాంధ్రలో ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు.

## దుర్గామాత పూజలో సింగిల్ విండో చైర్మన్



**వలిగొండ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం, ఆరూర్ గ్రామంలో బి బి వై యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగల్ విండో చైర్మన్ చిట్టేడి వెంకట్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వలిగొండ మండల్ ఓ బి సి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి అరూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ మాజీ సర్పంచ్ చెమ్మయ్య కేదారి శ్రీనివాస్ జాడ నవీన్ మీసాల మత్స్యగిరి మరియు బి బి వై యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**తిరుపతి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** విజయదశమి సందర్భంగా స్థానిక శిల్పారామం ఆవరణలో డాక్టర్ పి సి రాయలు సౌజన్యంతో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ స్థానిక ఉద్యోగస్తులు పర్యాటకులు ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి విజయదశమి అమ్మవారిని పూజించి అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రతినెల మొదటి రోజున అన్ని విభాగ మనకు సంబంధించిన డాక్టర్స్ అని డిపార్ట్మెంట్స్ పోలీస్ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 150 మంది సభ్యులు, ప్రజలకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన సూచనలు సలహాలు డాక్టర్లు ఇప్పించారు. పేద ప్రజలకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా చాలా సంతోషం వ్యక్తం చేస్తూ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ దామోదరం శుభోదయం ఆసుపత్రి అధినేత వచ్చే నెల మొదటి రోజున కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు అనంతరం వారిని డాక్టర్ పి సి రాయల్ డి.ఎస్.పి విశ్రాంత డాక్టర్ రెడ్డప్ప డాక్టర్ గోవిందు బీవీపీ అధ్యక్షులు విజయ్ కుమార్ విజయ్ విశ్రాంత ఇన్స్పెక్టర్ నాయుడు ఇంకా పెద్దలు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 30 వేల రూపాయల ఖర్చులు తనే భరిస్తానని డాక్టర్ అనడంతో సభ్యులందరూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ డయాబెటిక్స్ భగత్ వారి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డప్ప మాట్లాడుతూ సౌజన్యంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శిల్పారామంలో, క్రమం తప్పకుండా వారి ఆశీర్వాదంతో నిర్వహించి ప్రజాక్షేమం కోరే డాక్టర్ పి సి రాయల్ కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానము వస్త్రధానము,పేద ప్రజల అవసరాలను చేస్తున్న డాక్టర్ పి.సి.రాయులని ఘనంగా సత్కరించారు. విశ్రాంత డిఎస్పి వెంకటరమణ విద్యార్థుల జీవితాన్ని కోసం తన సొంత ఖర్చులతోటి అధ్యాపకులను రప్పించి రామచంద్రపురం మండలంలో యువతను మంచి మార్గంలో పెట్టి మంచి ఉద్యమం అందజేశారు. అందుకు డాక్టర్.పి.సి.రాయల్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి అమ్మపల్లి నాయుడు ఇంకా మహిళలు పాల్గొని జయప్రదం చేశారు.



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో వారికి జన్మదిన, విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్.

–అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):

## అభయాంజనేయ స్వామి ఆలయంలో జమ్మి పూజ



**వరంగల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల శంభునిపేట 41 డివిజన్ విశ్వనాథ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రధాన పూజారి జాగుర్లపూడి కోటయ్య శర్మ మరియు కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో జమ్మి పూజ నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 41 వ డివిజన్ కార్పొరేటర్ పద్మ గౌడ్ సిద్ధం నరేష్ ఆలయ అర్చకులు గంగు సతీష్ శర్మ కొంతం మోహన్ లింగమూర్తి సత్యనారాయణ సాంబయ్య వాసుదేవ్ సదానందం పాలకొండ సురేష్ రవికుమార్ సుభాష్ సురేందర్ శ్రీనివాస్ సుధాకర్ దేవేందర్ విద్యాసాగర్ గోపి, కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదానం పుణ్య కార్యం

### ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి



**రాయచోటి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** విజయదశమి పురస్కరించుకుని స్థానిక దుర్గమ్మ తల్లి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతు మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని దుర్గమ్మ తల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని విజయదశమి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్నదానం గొప్ప పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్ర రెడ్డి, ఆలయ ధర్మకర్త సచ్చిదానంద స్వామి, శ్రీనివాసులు రెడ్డి, నాగమల్ రెడ్డి, మోహన్,జగిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారించాలి



**రాయచోటి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** క్షేత్రస్థాయిలో విచారణను ఎదుర్కొని నిజాయితీ పరులుగా నిరూపించుకోండి. సర్పంచులు అభివృద్ధి చేస్తే తాము హర్షిస్తాము, అబినందిస్తాము గ్రామాల అభివృద్ధికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అభివృద్ధినిధుల దుర్వినియోగం పైనే ప్రజల ఆందోళనలను మాత్రమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పలువురు టిడిపి నాయికులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, అమరేశ్వర రాజు, మాజీ సర్పంచ్ లు వెంకటరామరాజు, మల్లికార్జున, మాజీ ఉపసర్పంచ్ భాస్కరరాజు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, ప్రసాద్ రాజు, జనసేన నాయకులు వెంకటేష్, బీసీ నాయకులు చలపతి, మైనార్టీ నాయకులు దస్తగిరి, లక్ష్మిరెడ్డి, తెలుగుయువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్, నేతి రామ్మోహన్, రామకృష్ణంరాజు, వీర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

- బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనంతో

  భారీ వర్షాలు
- తిరుపతి మున్సిపల్ కమిషనర్

  ఎన్.మౌర్య



**తిరుపతి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం వలన భారీ వర్షాలు కురవనుండడంతో ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు 24 గంటలు నగరపాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూము నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. సోమవారం నుండి నాలుగు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూమును సంప్రదించాలని ప్రజలను కోరారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేశామని, ప్రజలు వ్యయప్రయాసలకు ఓర్చి రావొద్దని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అసంఘటితరంగ కార్మికులు సంఘటితం కావాలి

### సమిష్టి పోరాటాలతో హక్కులు సాధించుకోవాలి




**మధిర, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు సంఘటితమైతేనే సాధించుకున్న హక్కులు పరిరక్షించబడతాయని, కొత్త హక్కులు సాదించుకోగలుగుతామని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు ఏఐటీయూసీ నాయకులు అన్నవరపు సత్యనారాయణ అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని మడుపల్లి గ్రామంలో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్మికులు ఎన్నోపోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని,అందులో భంగంగానే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్పుచేసి కార్మికులపై కర్ర పెత్తనం చేసేందుకు యాజమాన్యాలకు వెసులుబాటు కల్పిస్తోందని, దీన్నీ తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఏఐటీయూసీతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, అనాదిగా కార్మికుల పక్షాన పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీనేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నవెల్లి అప్పారావు, సిపిఐ నాయకులు, మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో దసరా ఉత్సవాలు



### హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**చిలుకానగర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో నిర్వహించిన దసరా వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ చెడుపై మంచి రాక్షస శక్తిపై దైవీ శక్తి ఆధర్మంపై ధర్మం గెలిచిన వేడుకను యావతు హిందూ సమాజం జరుపుకునే పండుగే విజయదశమి అని మీ అందరి జీవితాల్లో కూడా విజయాలు సిద్ధించాలని ఆ జగన్మాత అమ్మవారిని కోరుకుంటూ గత తొమ్మిది సంవత్సరాలగా భారీఎత్తున దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నా దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ని ఈటల రాజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శైలజ, చిల్కానగర్ డివిజన్ పురప్రముఖులు బూరుగుల రమేష్ , కొంపల్లి బాలరాజ్, భరత్ రెడ్డి, వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, స్వామి యాదవ్, కావాలి నర్సింహ్మా, అశోక్ చారి, బొమ్మ రమేష్, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్, రాంచందర్, వాసు, ఉదయ్ గుప్త, శ్రీనివాస్, సామల నాగరాజు, లక్ష్మి నారాయణ, కొంపల్లి రాజు, కొండల్ రావు, ఆర్. బలరాం, ఉమేష్ సింగ్, వంజరి బాలాజీ, భద్ర అశ్వన్ దసరా ఉత్సవ సమితి సభ్యులు డప్పు దత్తసాయి, కొట్టం ఉపేందర్ రెడ్డి, పెరుమాళ్ శివ కుమార్, మడిపడిగే శ్రీనివాస్, వెంకట్ (లట్టు), దివిటి రామరాజ్, ఇంద్రరాల రమేష్, పరశురామ్, నాగ ప్రసాద్ రెడ్డి, సురేష్, గంజి శ్రీకాంత్, పలుగుల నరేష్, రాచకొండ శివ, తమ్మల సాయి, చిన్నబోయిన అనిల్, పోలోజు శ్రీనివాస్, తెలంగాణ సంపత్, నాని ముదిరాజ్, వంశీ చారి, భాను, జేమ్స్, ప్రదీప్, లావణ్య, మమత, ప్రభావతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# వెంకీపురం పవన్ ను గెలిపించు కుందాం

## బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు

**తిరుపతి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ బ్యాంకు ఎన్నికలలో వెంకీపురం పవన్ ను గెలిపించు కుందామని బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సత్యనారాయణపురం సమీపంలో ఉన్న వి.హెచ్.కే ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బిసి వ్యవస్థాపకులు గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ వంకీపురం పవన్ బీసీల తరఫున తిరుమల తిరుపతి దేవస్థానం కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో డైరెక్టర్ గా పోటీ చేయడం బీసీ సమాజానికి గర్వకారణమని, యువకుడైన పవన్ తన సర్వీసులో పెద్దలపట్ల గౌరవం, బాధ్యతలు పట్ల శ్రద్ధ, సేవలు చేయుటకు అంకితమగు విధానం అనేకమంది బీసీలకు ఆదర్శ ప్రాయమని బీసిఈఎఫ్ వ్యవస్థాపకులు అయిన గోపాల్ అన్నారు. బిసిఈఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయుటకు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ప్రథమ అంకంలోనే రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో బీసీల ఉద్యోగుల ప్రథమ మహాసభ ఏర్పాటు చేయడం, విజయవంతం చేయడం,పవన్ ప్రతిభకు అది కొలమానమై ఉన్నదని బిసిఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భట్టా భాస్కర్ అన్నారు,అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో కూడా డైరెక్టర్ ల విజయాన్ని సాధించి టిటిడి బ్యాంకు చరిత్రలో అనేక విజయాలను అతను ఏర్పరచాలని తిరుమల కళ్యాణకట్ట సంఘం గౌరవ అధ్యక్షుడు పెరుమాళ్ తెలిపారు. ప్రతిభ పాటవాలకి కొదవలేని యువకుడు, రాజకీయ చతురత కలిగిన చాణక్యుడు, అనితర విషయాలని సుసాధ్యం చేయుటలో అందవేసిన చేయిగా అందరివాడుగా ఉన్న వంకిపురం పవన్ టిటిడి బ్యాంకు డైరెక్టర్ గా విజయం సాధించాలని గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ అన్నారు. రాజకీయ పరమైన ఎన్నికలకే కాకుండా సమాజంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీసీల ప్రాతినిధ్యం కోసం బీసీల ఉనికి చాటడానికి కోసం, అదేవిధంగా బీసీ అభ్యర్థుల గెలుపు కోసం బీసీఈఎఫ్ సర్వదా మద్దతు తెలుపుతూ బీసీలను ఏకీకృతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించడంలో ప్రధానంగా ఉంటుందని బీసెఫ్ తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేష్, బిసిఈఎఫ్ నాయకులు మల్లికార్జున,బడి ప్రసన్న యాదవ్, గవ్వల ప్రసాదు, మునికేశవులు, గిరిశ్రీనివాస్, ఒరుగొండ శ్రావణి, తమ ప్రసంగాలలో చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ నాయకులు





జగన్నాథం మాట్లాడుతూ ప్రముఖంగా ఉన్న అన్ని రకాలైన ఎన్నికలలో ఎక్కువ శాతం ఉన్న బీసీలు విజయం సాధించాలని బిసిఈఎఫ్ ఆ విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వంకిపురం పవన్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి ప్రజల బాధలను తెలుసుకొని నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం,సంక్షేమం కోసం ఏదో ఒక సంఘంలో నాయకత్వం వహిస్తూ అనేక రకాలైన ఉద్యమాలను చేసిన అనుభవం ఉన్నదని, ఆశీర్వదించిన పెద్దలకి, చేయూతనిచ్చిన తోటి మిత్రులకి, అందరికీ కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, తితిదే కోపరేటివ్ బ్యాంకులో విజయం సాధిస్తే ఆ విజయం అందరిది అవుతుందని. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బ్యాంకు సేవలను దగ్గర చేర్చడానికి సిద్ధంగా ఉంటానని, అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకి, స్వామివారి నిత్యసేవలోకి ఎప్పటికీ అందుబాటులో ఉంటూ, సమాజంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను పెంపొందించడానికి నేను కంకణమై ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, మురుగన్, ఠాగూర్ మునీంద్ర, వెంకటేశ్, బాలక్రిష్ణ, జానకీరామ్, శేఖర్, రాజా, తదితరులు పాల్గొన్నారు.



దసరా పండుగ సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తమ డివిజన్ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డినీ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

*–బాలాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

## ప్రాథమిక హక్కులపై అవగాహనా తరగతులు



**పాకాల, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగం యొక్క ప్రాథమిక హక్కులు, విధులు అనే అంశంపైన పాకాల శాఖా గ్రంథాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అజయ్ అన్న తరగతులు ఈ కార్యక్రమంలో వక్తలు ఆర్ ఆనంద్ ప్రసంగించారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల గురించి మాట్లాడుతూ సమానత్వ హక్కు,స్వాతంత్రపు హక్కు, దోపిడీని నివారించే హక్కు, మత స్వాతంత్రపు హక్కు, సాంస్కృతిక, విద్యాహక్కు, ఆస్తి హక్కు ఇలా రాజ్యాంగంలో పొందుపరచిన హక్కుల గురించి మంచి విషయాలను డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ చెప్పినటువంటి విషయాలను వివరించారు. ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ హక్కుతో పాటు బాధ్యతలను కూడా పాటించాలని భారతీయులందరినీ కోరారు. జాతీయ జెండాను ఏ విధంగా గౌరవించడం జాతీయ గీతాన్ని ఏ విధంగా మనం గౌరవిస్తున్నాం,అదేవిధంగా జాతీయత,పోరాటాన్ని హక్కుతో పాటు బాధ్యతను కూడా కలిగి ఉండాలని గుర్తు చేశారు.దేశాన్ని ఏ విధంగా సంరక్షిస్తూ జాతీయ రక్షణకు ఏ విధంగా మనం తోడ్పడాలి అనే విషయాన్ని వివరించారు. గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు, చైతన్య, దయానంద బాబు ఏడుకొండలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే ఆరోగ్యం

### మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్



**తాండూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఆటలతోనే ఆరోగ్యంగా ఉంటామని మాజీ జెడ్పిటిసి ఎం.రాకేష్ మహారాజ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చందు మహారాజ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మాజీ జెడ్పిటిసి ఎం.రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.రోహిత్ మహారాజ్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీగా ట్రాఫిక్ జామ్



**నల్గొండ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** దసరా పండుగ ముందు సొంతూళ్లకు వెళ్లిన వారు సెలవులు ముగియడంతో హైదరాబాద్కు తిరిగివస్తున్నారు. వేలాది వాహనాలు హైవే ఎక్కడంతో హైదరాబాద్-విజయవాడ రూట్లో 4 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామైంది. బీబీనగర్ టోల్గేట్ వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. ఇక దుద్దేడ టోల్ గేట్ వద్ద అయితే ఇరువైపులా ఏకంగా 5 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో టోలేట్ ఎత్తేసి మరీ వాహనాలకు అనుమతి ఇస్తున్నారు.

# పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి

- యుద్ధ ప్రాతిపదికన సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- బోయిన్పల్లి మండల సిపిఎం శాఖ డిమాండ్

**వేములవాడ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** లైసెన్సు లేని పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజుపల్లి గ్రామ రైతులతో సమావేశం జరిగింది. ఆరుగాలం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సరం కాలం సరిగ్గా సహకరించక ఎకరానా ఎనిమిది క్వింటాళ్లు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్సు లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు. అలాగే రైతులు పత్తి మిల్లులోకి తీసుకు పోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7500 ఏదైతే ఉందో, మిల్లుల్లో రైతుకు ఆ ధర అమలు కావడం లేదు. మరి ఒక పక్క కేంద్ర ప్రభుత్వం,మద్దతు ధర క్వింటాల్కి 7500 ,ప్రకటించినప్పటికీ మిల్లులలో అమలు కావడం లేదు పత్తి మిల్లు వ్యాపారస్తులు ఆరు వేల రూపాయలకే క్వింటాలకు ధర నిర్ణయించి అడ్డగోలు దోచుకుంటున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం కలెక్టర్ చొరవ తీసుకొని పత్తి మిల్లు యజమానుల తో చర్చలు జరిపి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా అలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులను దోపిడి అరికట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ని కోరడం



జరుగుతుంది. లేనియెడల పెద్ద ఎత్తున రైతులతో కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు వెనుకడుగు వేయమని హెచ్చరిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేలా మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పి సిపిఎం పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, నీలోజ్ పల్లి గ్రామ రైతులు సింగిరెడ్డి శంకర్,ఎర్ర నాగరాజు, కడుదుల రవి, అనుమూల రవి, ఆవుల రాములు, గుడేటి వెంకట్రెడ్డి, అనుముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

**రాయచోటి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** రాయచోటి డైట్ కళాశాల ఆవరణలో జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు బి వి రమణ ఆధ్వర్యంలో ఆ సంఘ నాయకుడు రెడ్డన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన పెన్షనర్లందరికీ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. పెన్షనర్లందరికీ అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ లందరికీ ఇప్పటివరకు ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది. వెంటనే పే రివిజన్ కమిషన్ పి ఆర్ సి 2024 ను ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. కొత్తగా పదవీ విరమణ చేసిన పెన్షనర్లు అందరినీ సంఘ సభ్యులుగా చేర్చుకోవడం జరిగినది. పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి పి.ఈశ్వరయ్య మాట్లాడుతూ పెన్షనర్ లందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేసి ఐదు లక్షల వరకు నగదు రహిత చికిత్సలు పొందేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వములో వివిధ స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులందరూ ఈ సమావేశంలో పాల్గొనడం జరిగినది. తమ విలువైన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవలసిందిగా విజ్ఞప్తి చేయడం



జరిగినది. ఈ సమావేశంలో సంఘ నాయకులైన రెడ్డన్న, వాకా రెడ్డి కుమార్ పాల్గొన్నారు.



విజయదశమి సందర్భంగా మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఛైర్మెన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, మీర్పేట కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచన ప్రేమ్ కుమార్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

ఓం శక్తి అమ్మవారికి..

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు





- శ్రీ కలశ దీప చక్ర హెూమంలో పాల్గొన్న
- పులివర్తి నాని సుధా రెడ్డి



**తిరుపతి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయతీ, శ్రీనగర్ కాలనీలో వెలసిన ఓం శక్తి దేవాలయంలో అమ్మవారికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఓం శక్తి భక్తుల ఆహ్వానం మేరకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ కళస దీప చక్ర హెూమంను ఓం శక్తి భక్తులు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో జరిగిన సుమంగళి పూజలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఓం శక్తి అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు ఓం శక్తి కమిటీ సభ్యులు పసుపు, కుంకుమ, పసుపు దారం పంపిణీ చేశారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఓం శక్తి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న.. జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు



**వేములవాడ, అక్టోబర్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం అయినటువంటి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని వారిని దసరా సందర్భంగా దర్శించుకున్న నిఘా టీవీ, కలంనిఘా పేపర్ ఎడిటర్ చికట్ల శ్రీనివాస్ అలియాస్ నిఘా శీను జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు స్వామివారిని దర్శనం చేసుకొని నిఘా టీవీ ప్రేక్షకులకు, కలం నిఘా పాఠకులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిఘా టీవీ, కలం నిఘా ప్రతినిధులు మల్కాపురం ప్రశాంత్ మోత్కుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

*–ఉప్పల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*

# అభివృద్ధిని అడ్డుకునేందుకే మాజీ ఎమ్మెల్యే ప్రయత్నం

- సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలపై స్పందించిన పులివర్తి సుధా రెడ్డి
- విలువల గురించి విలువే లేని వ్యక్తులు మాట్లాడడం హాస్యాస్పదం
- మతిభ్రమించి సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం.
- గత ఎమ్మెల్యే చేయలేని పనులు ప్రస్తుత ఎమ్మెల్యే 15 రోజుల్లో పూర్తి చేశారు.
- నిరాధార ఆరోపణల పై చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు






**చంద్రగిరి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** గత 3 రోజులుగా వాట్సాప్ సోషల్ మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలపై స్పందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చేవన్న చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిని నిధులను అడ్డుకునేందుకే సోషల్ మాధ్యమాలలో అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. మతిభ్రమించి కొందరు మా కుటుంబంపై నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా చేయలేని రోడ్డు మరమ్మత్తులు గెలిచిన 15 రోజులలో చేసి చూపించిన ప్రజల మనిషి పులివర్తి నాని గారు. ఆయనకు వస్తున్న ఆదరణ అభిమానాలను తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే చెవన్న నీచమైన రాజకీయాలకు స్వాగతం పలుకుతున్నారు. నిన్ను చూసుకొని కొందరు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఏదో పత్రికలలో కథనాలు వచ్చాయని అవి మా పైనే వచ్చాయని సోషల్ మీడియా వేదికగా నిరాధారణమైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు. పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది, అన్న సామెతను గుర్తు చేశారు. మీ ఆరోగ్యం పట్ల మాకు కూడా బాధ్యత ఉంది మీకు అనారోగ్య సమస్య ఉంటే మెరుగైన వైద్యం పొందగలరని సూచించారు. మాకు చాలా పనులు ఉన్నాయి. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన హామీలు,అభివృద్ధి కార్యక్రమాలపై మా దృష్టి ఉంది.మీ కుటుంబం 10 సంవత్సరాల పాలనలో నియోజకవర్గం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. వీటివలన నీ కుటుంబం అభివృద్ధి చెందిందే గానీ నియోజకవర్గ ఎటువంటి అభివృద్ధి చెందలేదు.రహదారుల మరమ్మత్మలు, కొట్టుకుపోయిన వంతెనలను విస్మరించావు.పులివర్తి నాని ఎమ్మెల్యే అయిన తర్వాత 15 రోజులలోనే ప్రధాన రహదారుల రోడ్లు వేయడం జరిగింది. మూడు నెలల్లోనే చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు సమస్యల పరిష్కరించి. అలాగే చంద్రగిరి స్మశాన వాటికకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. కొద్ది రోజుల్లో పనులు ప్రారంభించడం కూడా జరుగుతుంది. ఉద్యోగస్తుల బదిలీలలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగాయి. ఆధారాలతో ఆరోపణలు చేయండి. మేము తప్పు చేసి ఉంటే అవినీతికి పాల్పడి ఉంటే ఆధారాలు చూపుతూ ఆరోపణలు చేయండి. మీరు 7 వేలు జీతానికి పనిచేస్తూ వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలి. మేము ఎన్నికల సమయంలో ప్రజల సమస్యల పైన ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ఉంటాం అవినీతి అక్రమాల పునాదులపై జీవితాన్ని గడిపేవారు అందరూ తమలాగనే ఉంటారని భావించడం పొరబాటు అన్నారు. వాట్సప్ గ్రూపులను క్రియేట్ చేయటం చాలా సులభమని వాటిలో వచ్చిన ఆరోపణల పైన స్పందించటం విజ్ఞుల పని అని తెలిపారు. ఏది ఏమైనా తప్పుడు మెసేజ్లను పంపిన వారి పైన,వాటిని పంపటానికి ప్రోత్సహిస్తున్న వారిపైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రగిరి పోలీసులను సుధా రెడ్డి కోరారు. కూటమి నాయకులతో, మహిళలతో కలసి చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ్



**చిలుకానగర్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా అలయ్, బలయ్ కార్యక్రమం ఆదివారం ఉదయం చిలుకా నగర్ లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగనాడు సాధారణంగా అందరూ ఇంట్లో ఉంటారు. తర్వాత రోజు కుల బంధువులను కలిసేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలుసుకున్న సందర్భంగా పరస్పర ఆత్మీయాభిమానాలు చాటుకుంటూ పద్మశాలి కుల బంధువులు కౌగిలించుకుని అలయ్ బలయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మొదటిసారి నిర్వహించిన అలయ్ బలయ్ ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ నేత, గూడ శ్రీశైలం నేత, సకినాల ప్రసాద్ నేత, దేవసాని బాలచందర్ నేత, వడ్డేపల్లి కిషోర్ నేత, బెజగం శ్రీనివాస్ నేత, పుట్టపర్తిని నర్సింగ్ నేత, బోడ విద్యాసాగర్ నేత, స్తుంది పెండం నాగార్జున నేత, సకినాల చందు నేత, తాళ్ల శ్రీనివాస్ నేత, దాస్ నేత, రమేష్ నేత, కోడెం రమేష్ నేత, నాగరాజు నేత, శివకుమార్ నేత, శేఖర్ నేత, భాస్కర్ నేత, పాము ఆంజనేయులు నేత, సభుస్ సతీష్ నేత తదితరులతోపాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## 'స్టార్షిప్' ప్రయోగం విజయవంతం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఎలాన్ మస్కు చెందిన 'స్పేస్ఎక్స్' చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'స్టార్షిప్' ఐదో ప్రయోగం విజయవంతమైంది. ఆదివారం ఉదయం టెక్సాస్ దక్షిణ తీరం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రెండు దశల ఈ భారీ రాకెట్లో తొలుత బూస్టర్ విజయవంతంగా భూమికి చేరుకుంది. లాంచ్పాడ్ వద్దకే అది తిరిగి చేరుకోవడం విశేషం. మరోవైపు స్పేస్క్రాఫ్ట్ తన ప్రయాణాన్ని కొనసాగించి, హిందూ మహాసముద్రంలో విజయవంతంగా దిగింది.

## విద్యుత్ శాఖలో ప్రమోషన్లు

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** విద్యుత్ శాఖలో జెన్కో పరిధిలో ఉద్యోగులకు భారీస్థాయిలో పదోన్నతులు లభించాయి. మొత్తం 261 మందికి ప్రమోషన్లను కల్పించారు. ఈమేరకు జెన్కో సీఎండీ రోనాల్డ్ రోస్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లుగా పనిచేసిన 34 మందిని డివిజనల్ ఇంజినీర్లుగా ప్రమోషన్ కల్పించారు. అలాగే 170 అసిస్టెంట్ ఇంజినీర్లు, 33 ఏఏఈలను అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లుగా పదోన్నతి కల్పించారు.

## హైదరాబాద్ మేయర్ పై కేసు నమోదు

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 10న బంజారాహిల్స్లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో నిర్దేశిత సమయం దాటిన తర్వాత కూడా పెద్ద ఎత్తున డీజే సౌండ్స్ ప్లే చేశారని సుమోటోగా కేసు బుక్ చేశారు. విజయలక్ష్మితో పాటు ఈవెంట్ నిర్వాహకుడు, డీజే సౌండ్స్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.

## దేవి శోభయాత్రలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్






**పోచారం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచావాణి సింగారం ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన దేవి శోభయాత్రలో మేడ్చల్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పవిత్రతో నవరాత్రులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రజలు చల్లగా ఉండాలని అందరికీ అమ్మవారి దీవెనలు ఉండాలని కోరారు

## గంజాయికి బానిసలు అవుతున్న యువత



**ఖమ్మం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** గంజాయి మత్తులో యువత జోగుతుంది. విచ్చలవిడిగా లభిస్తున్న మత్తుకు బానిసలుగా మారుతున్నారు. యదేచ్ఛగా యువత గంజాయి తీసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా గంజాయి వినియోగిస్తుండటంతో మైనర్లు సైతం దీనికి బానిసలు అవుతున్నారు. గంజాయి మత్తులో జీవితం నాసనం చేసుకుంటున్నారు.మీ పిల్లలు కూడా ఈ జాబితాలో ఉంటే ఇప్పుడే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఇదిలా ఉండగా తాజాగా ఖమ్మం జిల్లాలో గంజాయి గ్యాంగ్ పోలీసులకు పట్టుబడింది.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో గంజాయి సేవిస్తున్న యువకులను పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు.పెనుబల్లి మండలంలోని బీసీ కాలనీ, రంగారావు బంజర్, గంగాదేవిపాడు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అడ్డగా గంజా విక్రయాలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.గంజాయి ఎలా లభిస్తుంది ఇంకా ఎంత మంది యువత సేవిస్తున్నారు.అనే చైన్ లింక్ ను ఛేదించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓ యువకుడు బైక్ లో 300 గ్రాముల గంజా దొరికిది. దీంతో అప్రమత్తమైన పోలీసలు చైన్ లింక్ లాగుతూ విచారణ చేస్తున్న చేస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో పలువురు యువకులు ఉన్నారు.



హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుత్రుడు చిరంజీవి భార్గవ్ చిద్విత సాయి ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

*-సత్తుపల్లి అక్టోబర్ 13 (నిఘా న్యూస్):*



# అయోధ్య కాలనీలో నాలాపై ఆక్రమణలు

## గిరిజన కానిస్టేబుళ్లు ఆత్మహత్యలకు పాల్పడ వద్దు

- కానిస్టేబుల్ భూక్యా సాగర్ ఆత్మహత్యా యత్నానికి కారుకులైన ఎస్ఐల పై చర్యలు తీసుకోవాలి
- జిల్లా అధ్యక్షుడు భూక్య రాంకిషోర్ నాయక్



**కారేపల్లి, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఏన్కూరు మండల కేంద్రానికి చెందిన భూక్యా సాగర్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది పోలీస్ అధికారులు తనను గంజాయి కేసులో ఇరికించారని, అవమానాల గురి చేశారని మనస్థాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్య ప్రయత్నించాడు, హైదరాబాద్ లోని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నాడు, గ్యారెంటీ చెప్పలేమని వైద్యులు చెబుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏన్కూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ భూక్యా సాగర్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పటానికి కారకులపై ప్రభుత్వం వెంటనే పోలీసు ఉన్నంత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సాగర్ కు నాణ్యమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం(ఏఐబిఎస్ఎస్) ఖమ్మం జిల్లా భూక్య రాంకిషోర్ నాయక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు సరైన పద్ధతిలో స్పందించకపోతే ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. సాగర్ కు ఏమైనా జరిగితే వాంగ్మూలంలో ప్రకటించిన పేర్లు వారే బాధ్యత వహించాలని తెలిపారు.

## హై జంప్ లో గోల్డ్ మెడల్ సాధించిన వెంకట్రావు



**పుదూరు, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడు పేట మండలం హై జంప్ లో గోల్డ్ మెడల్. ట్రిపుల్ జంప్ లో సిల్వర్ మెడల్ పుదూరు పంచాయతీ లో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న గూటూరు వెంకటరావు ఆదివారం మలేషియన్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో భారత దేశం(ఇండియా)తరఫున పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. మలేషియన్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎంఏ, కౌలాలంపూర్ లో జరిగిన 36వ మలేషియన్ ఇంటర్ నేషనల్ ఓపెన్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో హై జంప్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా ట్రిపుల్ జంప్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ పథకాలను ఇండియా మాస్టర్ అథ్లె టిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మంగ వరప్రసాద్ ఆధ్వర్యంలో,మలేషియన్ మాస్టర్ అథ్లెటిక్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ఎస్. శివప్రగాసం చేతుల మీదుగా అందుకున్నారు. ఒక పక్క ఉద్యోగ బాధ్యతలు నిర్వ హిస్తూ మరో పక్క అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించి మన దేశానికి (ఇండియా) మంచి పేరు తీసుకు వచ్చిన పంచాయతీ సెక్రటరీ వెంకటరావును పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది,నాయుడుపేట ప్రజలు అభినందించారు.

## పంచాయతీల్లో పల్లె పండగ జరగాలి



**విశాఖపట్నం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లోనూ పల్లె పండగ కార్యక్రమం జరగాలని విశాఖకు చెందిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ ఎక్స్ ద్వారా ఆదివారం విజ్ఞప్తి చేశారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే పల్లె పండుగ వారోత్సవాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు.

## బాబా ఖాన్ చెరువు నాలాలను పునరుద్ధరించండి

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** నగర శివారులోని చెరువులపై ఫోకస్ పెట్టిన హైడ్రాకు బాబాఖాన్ చెరువు ఆక్రమణల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందింది. తక్కువ స్థాయిలో ఆక్రమణలు జరుగుతున్న నేపథ్యంలో ఇక ముందు కబ్జాలు రాకుండా చూడాలని హైడ్రాకు స్థానికులు కోరుతున్నారు. గత పదేండ్లలో 2014 నుంచి 2023 వరకు బాబాఖాన్ చెరువులోకి ఆక్రమణలు కేవలం 26 గుంటలు(0.26ఎకరాలు) భూమి మాత్రమే కమబ్జాకు గురైంది. ఈ కబ్జాలు సమీపంలోని చెరువుల ఆక్రమణలతో పోల్చుకుంటే ఇవి చాలా తక్కువ. 2014లో బాబాఖాన్ చెరువు విస్తీర్ణం 37.33 ఎకరాలుగా ఉంటే. కబ్జాలు 2.87 ఎకరాలుగా ఉన్నాయి. అప్పుడు చెరువు విస్తీర్ణం 34.46 ఎకరాలుగా తగ్గింది. అదే బాబాఖాన్ చెరువు 2023 నాటికి 33.72 ఎకరాలుగా తగ్గింది. అంటే 0.26 ఎకరాలు ఆక్రమణలు జరిగింది. ఈ విధంగా బాబాఖాన్ చెరువు తక్కువ స్థాయిలో ఆక్రమణలకు గురైతూ వస్తున్న నేపథ్యంలో ఈ చెరువులోకి మరిన్ని ఆక్రమణలు రాకుండా చూడాలని హైడ్రాను స్థానికులు జగదీశ్, కృష్ణ, అనీల్ లు బషీర్ బాగ్ లో విడుదల చేసిన ప్రకటన లో కోరారు. చెరువుల్లోకి వచ్చిన ఆక్రమణలను కూల్చివేస్తున్న హైడ్రా అధికార యంత్రాంగం బాబాఖాన్ చెరువుపై ఫోకస్ పెట్టాలని, చెరువును పునరుద్ధరించి చెరువుకున్న నాలాలను సైతం కాపాడాని కోరుతున్నారు. బాబాఖాన్ చెరువు నిండిన అనంతరం మిగులు జలాలు వెళ్ళేందుకు అలుగు నుంచి ఓ నాలా దిగువన ఉన్న సూరారం చెరువులోకి వెళ్తుంది. బాబాఖాన్ చెరువు అలుగు నాలా కాస్త రెండు నాలాలుగా చెరువుకు చేరువగా ఉన్న మసీదు ప్రాంతంలో ఏర్పడుతుంది. ఒక నాలా కాస్త మసీదు ప్రాంతంలో నుంచి నేరుగా సూరారం చెరువుకు వెళ్తంది. మరో నాలా కాస్త సర్వే నెంబర్లు 174(పార్టు), 176,179(పార్టు),180, 194(పార్టు),195(పార్టు)ల అయోధ్య కాలనీ మీదుగా వెళ్తుందని, పునరుద్ధరించాలని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అయితే, ఇరిగేషన్ అధికారులు మాత్రం నాలాలను పునరుద్ధరిస్తే ముంపులు ఉండవని పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగు ఉందే కానీ, అలుగునుంచి వెళ్ళే నాలా, ఆ నాలా రెండుగా







విడిపోయిన నాలాలు మాత్రం కబ్జాలపాలైందని, తద్వారా బాబాఖాన్ చెరువు క్రింద ఉన్న ఇండ్లు ముంపునకు గురవుతున్నాయని, నాలాలను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. నాలాను మూసేసి మసీదు ప్రాంతంలో రోడ్డును వేయడాన్ని గుర్తించిన ఇరిగేషన్ అధికారులు అక్కడ పైపులు లేదా కల్వర్టును ఏర్పాటు చేసిన నాలాను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా పైన పేర్కొన్న 174(పార్టు), 176,179(పార్టు), 180, 194(పార్టు), 195(పార్టు) సర్వే నెంబర్లలో నాలాను అయోధ్య కాలనీలో పునరుద్ధరిస్తే చెరువు నీరు సాఫీగా సూరారం చెరువులోకి వెళ్తాయని స్థానికులు కోరారు.

# బ్రహ్మోత్సవాల సక్సెస్ వైసీపీకి చెంపపెట్టు

## జనసేన నేత కిరణ్ రాయల్

తిరుపతి అక్టోబర్ 13 (నిఘా న్యూస్): వైసిపి పార్టీ పాలనలో తిరుమల బ్రహ్మోత్సవాలతో సహా ప్రతిదీ అపవిత్రమైందని కూటమి పాలన వచ్చిన తరువాత జరిగిన. బ్రహ్మోత్సవాల సక్సెస్ తో గత వైసిపి పాలకులకు చెంప పెట్టుగా మారిందని జనసేన పార్టీ స్థానిక నేత కిరణ్ రాయల్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు కిరణ్ మాట్లాడుతూ గత వైకాపా ఐదేళ్ల బ్రహ్మోత్సవాల తరువాత ఈసారి లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరిగిందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో గరుడ సేవ రోజు స్థానికులను రానివ్వ లేదన్నారు. టీటీడీ బోర్డును గత వైకాపా పాలకులు భ్రష్టు పట్టించారని దుయ్యపట్టారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అపసృత్తులు, ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించిన ఈవో శ్యామలరావుకు,అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తోపాటు. యావత్తు టీటీడీ సిబ్బందికి జనసేన తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా పవన్ కళ్యాణ్, చంద్రబాబు బ్రహ్మోత్సవాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు ఆరాధిస్తూ బ్రహ్మోత్సవాలు విజయవంతంకావడానికికారకులయ్యారని కొనియాడారు.



ఈ మీడియా సమావేశంలో సుమన్ బాబు,మనోజ్, శ్రీనివాసులు, షరీఫ్,సాయి దేవ్,ఆది,సుధా, లోకేష్, మిని తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో కారు బోల్తా ఒకరి మృతి





## ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఖమ్మం, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** జిల్లాలోని కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి సమీపంలోని జాతీయ రహదారి 365 బిబి పై ఆదివారం తెల్లవారుజామున ఓ కారు అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి సర్వీస్ రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, హైవే పెట్రో సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నగరం అజీజ్ గల్లి కాలనీ చెందిన ఒకే కుటుంబంలో వ్యక్తులు హైదరాబాద్ లో శనివారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరై,తిరిగి ఇంటికి వెళ్తుండగా కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి జాతీయ రహదారి సమీపంలో వారు ప్రయాణిస్తున్న టీ.ఎస్ 04-ఈ ఎఫ్-6776 నెంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ మొయినుద్దీన్ అలీ ఖమ్మం నగరంలోని కమాన్ బజార్ వద్ద ఉన్న జామా మసీద్ ఇమామ్ గా ఉన్న మొయినుద్దీన్ అలీ (57) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ షఫీ పరిస్థితి విషమంగా ఉంది. కుర్షహాన్, హమీద్ ఖాన్ కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రో సిబ్బంది, పోలీసులు క్షతగాత్రులను 108,1033 హైవే పెట్రో అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిద్ర మత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆస్ట్రేలియా పార్లమెంట్ సమావేశాలకు...

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం



**నంద్యాల, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** ఆస్ట్రేలియా విక్టోరియన్ లెజిస్లేటివ్ సెషన్‌కు హాజరైన భారత పార్లమెంటు సభ్యులు, భారతీయ సంతతికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులను సత్కరించి, గౌరవించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు. ఆస్ట్రేలియా దేశం మెల్బోర్న్ - విక్టోరియా ప్రభుత్వ శాసన మండలి విప్, తర్లామిస్ భారతదేశంలోని నంద్యాల పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం పంపారు. డాక్టర్ బైరెడ్డి శబరి వారి ఆహ్వానాన్ని అంగీకరించారు. అక్టోబర్ 17-19 వరకు జరిగే విక్టోరియన్ పార్లమెంటు సమావేశానికి హాజరవుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రసంగించగలనని, భారతదేశ సాంస్కృతిక, ప్రభుత్వ సంబంధాలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ప్రదానం చేస్తానని శబరి వివరించారు. ప్రభుత్వ మద్దతుతో ఆస్ట్రేలియాలో నిర్వహించే కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరవుతారు. ఆస్ట్రేలియన్ కమ్యూనిటీకి విశిష్ట సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన వైద్యులు, నర్సుల అసాధారణమైన సహకారాన్ని గుర్తించడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఈ గుర్తింపు ఆస్ట్రేలియాలో ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలో భారతీయ వారసత్వానికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు పోషిస్తున్న కీలక పాత్రను హైలైట్ చేస్తుందని, రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మన దేశం, ఆంధ్ర రాష్ట్రం గర్వపడేలా పని చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## పోలీస్ క్వార్టర్స్ లో అగ్ని ప్రమాదం

### గాయాల పాలైన మహిళా కానిస్టేబుల్ ధరణి



**వరంగల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ క్వార్టర్స్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ధరణి రూమ్ నుండి కేకలు వినబడడంతో తోటి సిబ్బంది వెళ్లి చూడగా ఆమె మంటల్లో చిక్కుకొని ఉంది. దాంతో ఆమెను బయటకు తీసుకొచ్చి వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక మరేదైనా ఉండొచ్చా అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై పోలీసులను వివరణ కోరగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగి ఉండవచ్చని, పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని తెలిపారు.

# వైభవంగా భద్రకాళి అమ్మవారి తెప్పోత్సవం

**వరంగల్, అక్టోబర్ 13 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు విజయ దశమి తెప్పోత్సవంతో ముగిశాయి. ఉదయం నిత్యాహ్నికం నిర్వర్తించి కలశోద్వాసన జరిపి అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం జరిపిన పిమ్మట చక్ర తీర్థోత్సవం (చక్ర స్నానం), ధ్వజావరోహణం చేసిన పిమ్మట అమ్మవారికి జల క్రీడోత్సవం (తెప్పోత్సవం) జరిపారు. దాదాపు ఎనభై వేల మంది ఈ విజయ దశమి రోజున అమ్మవారిని దర్శించుకున్నారు. శమీవృక్షానికి పూజ చేసి శమీ పత్రాలను జమ్మి ఆకులను భక్తులు పరస్పరం పంచుకున్నారు. సాయంత్రం తెప్పోత్సవంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఈ తెప్పోత్సవం ఉభయదాతలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునీత, వరంగల్ ఏ సి పి నందిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. తెప్పోత్సవానికి విచ్చేసిన మంత్రి, ప్రముఖులకు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. రాత్రివేళ విద్యుత్ దీపాలంకరణలో అలరారుచున్న వాతావరణంలో అత్యంత సుందరంగా తయారు చేయబడిన హంస వాహనంలో వేలాది మంది భక్త జన సందోహం మధ్యన జరిగిన ఈ తెప్పోత్సవం జరిగిన తీరు వర్ణించడానికి మాటలు సరిపోవని భక్తులు తెలిపారు. అనంతరం ప్రముఖులను శేషవస్త్రాలతో సత్కరించారు. ఆదివారం సాయంకాలం దేవాలయ ప్రాంగణంలో అందంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం ఆద్యంతం భక్తులను ఒక దివ్యానుభూతికి గురిచేసింది. కళ్యాణం అనంతరం భాగవత్ప్రసాదంగా భక్తులకు రిచికరమైన విందు ఏర్పాటు చేయడం జరిగింది. దేవీ నవరాత్రులలో పది రోజులగా అయితా గోపినాథ్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంతో 2024 శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్రుల ఉత్సవ పరిసమాప్తి జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సీఎండి వరుణ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సంవత్సరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో పోలీస్ శాఖ వారు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సమన్వయంతో జరిపిన ప్రత్యేక రహదారి ఏర్పాట్లు విజయదశమి రోజున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు జరగడం భక్తుల ప్రశంసలకు పాత్రమైంది. ఈ సందర్భంగా ప్రతినిత్యం వరంగల్ ఏ సి పి నందిరాం నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి పర్యవేక్షణ ఆలయానికి



విచ్చేసిన భక్తుల ఆదరాభిమానానికి పాత్రమైంది. ఈ దేవీ నవరాత్రులకు సహకరించిన దాతలకు, నాయకులకు, అధికార, అనధికార, ప్రముఖులకు ముఖ్యంగా పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులు జరిపిన సేవలపట్ల దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి ధన్యవాదాలు సమర్పించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com